


# విజయభాను




విశాఖపట్నం, మంగళవారం 18-02-2020 VIJAYABHANU DAILY ★ VISAKHAPATNAM సంపుటి : 43 సంచిక : 139 పేజీలు : 8 వెల : 1 రూపాయి

### నైపుణ్య వికాస కేంద్రంగా

# ఆంధ్రప్రదేశ్



### ఐటీ, నైపుణ్యాభివృద్ధిపై సీఎం కీలక నిర్ణయాలు

### రాష్ట్రంలో కొత్తగా 30 నైపుణ్యాభివృద్ధి కేంద్రాలు

### సీఎం వైఎస్ జగన్ మహన్ రెడ్డి

అమరావతి: ఐటీ, నైపుణ్యాభివృద్ధిపై ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సోమవారం సమీక్షించారు. నైపుణ్య వికాస కేంద్రంగా ఆంధ్రప్రదేశ్‌ను తీర్చిదిద్దేందుకు కీలక నిర్ణయాలు తీసుకున్నారు. పారిశ్రామిక రంగానికి ఊతమిచ్చేలా అత్యుత్తమ స్థాయిలో.. నైపుణ్యాభివృద్ధి కోసం కొత్తగా 30 కేంద్రాలు ఏర్పాటు చేయనున్నట్లు సీఎం తెలిపారు. ప్రతి పార్లమెంట్ నియోజక వర్గానికి ఒక కేంద్రం చొప్పున 25 కేంద్రాలు, నాలుగు ట్రిపుల్ ఐటీలకు అనుబంధంగా ఒక్కొక్కటి, పులివెందుల జేఎన్టీయూకు అనుబంధంగా మరో కేంద్రం ఏర్పాటు చేయాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. వీటి పర్యవేక్షణకు ఒక కేంద్రీకృత వ్యవస్థ ఏర్పాటు చేసి, దానిని భవిష్యత్‌లో విస్తరించాలని తరువాయి 2లో..

# 41 మంది డీఎస్పీల బదిలీ

### డీజీపీ గౌతమ్ సవాంగ్ ఉత్తర్వులు

అమరావతి: రాష్ట్రంలో 41మంది డీఎస్పీలను బదిలీ చేస్తూ డీజీపీ గౌతమ్ సవాంగ్ ఉత్తర్వులు ఇచ్చారు. 41మంది డీఎస్పీల బదిలీల్లో 37మంది వెయింటింగ్‌లో ఉన్నవారికి పోస్టింగ్‌లు ఇవ్వగా, మరో నలుగురిని పోలీస్ ప్రధాన కార్యాలయంలో రిపోర్టు చేయాలని ఆదేశించారు. పోస్టింగ్‌లు ఇచ్చినవారిలో ఆరుగురు సీఐడీ విభాగానికి, ఒకరు ఏసీబీకి, ఇద్దరు ఏపీఎస్‌పీ బెటాలియన్‌కు, రాష్ట్రంలోని పలు జిల్లాల్లో పోస్టులను కేటాయించారు. చిత్తూరు ఎస్సీ, ఎస్టీ సెల్ డీఎస్పీ ఎస్ఆర్ వంశీధర్‌గౌడ్, కర్నూలు డీటీసీ పీఎన్ బాబు, రాజమండ్రి డీటీసీ ఆర్. సత్యనారాయణ, రాజమండ్రి డీఎస్ఆర్పీ ఎస్.మనోహర్ రావులను పోలీస్ హెడ్‌క్వార్టర్స్‌కు అటాచ్ చేశారు.

# రైతు బజార్ల అభివృద్ధికి ప్రభుత్వం కృషి

- స్వయం సంవృద్ధి సంస్థలుగా రైతు బజార్లు
- రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కురసాల కన్నబాబు



కాకినాడః రాష్ట్రంలోని రైతు బజారులను స్వయం సంవృద్ధి సంస్థలుగా తీర్చిదిద్దే విధంగా చర్యలు చేపడుతున్నట్లు రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, ఉద్యానవన, పట్టు, సహకార, ఫుడ్ ప్రోసెసింగ్ శాఖ మంత్రి కురసాల కన్నబాబు పేర్కొన్నారు.

సోమవారం కాకినాడ రమణయ్య పేటలోని మంత్రి కార్యాలయంలో రైతు బజార్ల ఎస్టేట్ అధికారులు మర్యాద పూర్వకంగా మంత్రిని కలిసారు. ఈ సందర్భంగా మంత్రి కన్నబాబు ఎస్టేట్ అధికారులనుద్దేశించి మాట్లాడుతూ రైతు బజారులలో ధరలు అదుపులో వుండే విధంగా పరివేక్షిస్తుండాలన్నారు. ఉల్లి కొరత వచ్చినప్పుడు రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక నియంత్రణ పెట్టి తరువాయి 2లో..

### చంద్రబాబు అవినీతి నోటీసులతో

# 'దేశం' నేతలకు భయంపట్టుకుంది

- పవన్ ఎందుకు నోరు మెదపడం లేదు?
- వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే గుడివాడ అమర్‌నాథ్



తాడేపల్లి: ఐటీ శాఖ ఇచ్చిన ప్రెస్‌నోట్‌ను క్షుణంగా చదివితే అసలు బండారం బయట పడుతుందని వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే గుడివాడ అమర్‌నాథ్ అన్నారు. తాడేపల్లి వైఎస్సార్‌సీపీ కేంద్ర కార్యాలయంలో సోమవారం ఆయన మీడియా సమావేశంలో మాట్లాడుతూ.. తరువాయి 2లో..

### మూడోసారి

# డెత్‌వారెంట్లు జారీ

- మార్చి 3న ఉదయం 6 గంటలకు..
- నలుగురు దోషులకూ ఒకేసారి ఉరి
- పటియాల హౌస్ కోర్టు



న్యూఢిల్లీ : దేశ వ్యాప్తంగా సంచలనం సృష్టించిన నిర్భయ అత్యాచార, హత్య కేసులో దోషులకు ఉరిశిక్ష తేదీ ఖరారైంది. మార్చి 3న ఉదయం 6 గంటలకు నలుగురు దోషులు వినయ్ శర్మ, పవన్ గుప్తా, ముఖేష్ సింగ్, అక్షయ్ సింగ్‌లను ఉరితీయాలని ఢిల్లీలోని పటియాల హౌస్ కోర్టు సోమవారం కొత్త డెత్‌వారెంట్లు జారీచేసింది. నలుగురు దోషులను ఒకేసారి ఉరితీయాలని జైలు అధికారులను ఆదేశించింది. ప్రస్తుతం వారున్న తీహార్ జైలులోనే వారిని ఉరితీయనున్నారు. కాగా జనవరి 22, ఫిబ్రవరి 1 దోషుల ఉరిశిక్ష అమలుకై రెండుసార్లు డెత్ వారెంట్లు జారీ అయినప్పటికీ.. వారు వరుసగా పిటిషన్లు దాఖలు చేస్తూ శిక్ష నుంచి తప్పించుకునే ప్రయత్నం చేసిన విషయం తెలిసిందే. అయితే దోషులకు వెంటనే ఉరిశిక్ష అమలు చేయాలంటూ కేంద్ర హోంశాఖ ఢిల్లీ హైకోర్టుతో పాటు సుప్రీంకోర్టును ఆశ్రయించింది. దోషుల తీరుపై న్యాయస్థానం కూడా తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేసింది. ఈ నేపథ్యంలో పటియాల కోర్టు దోషులను ఉరితీయాలంటూ తాజాగా డెత్‌వారెంట్లు జారీచేసింది. ఇప్పటికే రెండుసార్లు వాయిదా పడటంతో.. ఈసారైనా ఉరిశిక్ష అమలు అవుతుందా లేదా అనేది అసక్తికరంగా మారింది.

# వాతావరణ మార్పును ఎదుర్కొంటాం

- భూతాపం తగ్గించేందుకు కృషి
- వలసపక్షులను సంరక్షిస్తాం
- ప్రధాని నరేంద్ర మోదీ



గాంధీనగర్: భూతాపం తగ్గించే విషయంలో పారిస్ ఒప్పందానికి లోబడి పనిచేస్తున్న దేశాల్లో భారత్ ఒకటని ప్రధాని నరేంద్ర మోదీ అన్నారు. గుజరాత్‌లోని గాంధీనగర్‌లో నిర్వహించిన వలస జాతుల సంరక్షణ సదస్సును ఉద్దేశించి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా మోదీ ప్రసంగించారు. మధ్య ఆసియా ఫ్లైవే వెంట వలస పక్షులను సంరక్షించడానికి భారతదేశం జాతీయ కార్యాచరణ ప్రణాళిక సిద్ధం చేసిందన్నారు. పర్యావరణ పరిరక్షణ, సుస్థిర జీవనశైలి, పర్యావరణహిత అభివృద్ధే ప్రధాన సూత్రాలుగా వాతావరణ మార్పు సమస్యను ఎదుర్కొనేందుకు భారత్ కృషి చేస్తోందని ప్రధాని ఉద్ఘాటించారు.

# ఆర్మీలో మహిళా అధికారులందరికీ శాశ్వత కమిషన్ హోదా



### లింగ అసమానత్వపు ధోరణి విడనాడాలి

### సర్వోన్నత న్యాయస్థానం చారిత్రక తీర్పు

వార్త 2లో..




### సీఏఏకు మద్దతుగా

## రాష్ట్రపతికి 154 మంది ప్రముఖుల లేఖ

న్యూఢిల్లీ: పౌరసత్వ సవరణ చట్టం (సీఏఏ), జాతీయ జనాభా పట్టిక (ఎన్‌పీఆర్) , జాతీయ పౌరపట్టిక (ఎన్‌ఆర్‌సీ)కు మద్దతుగా దేశంలోని 154 మందికి పైగా ప్రముఖులు రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్‌కు సోమవారంనాడు లేఖ రాశారు. దేశానికి హాని చేసేందుకు కొందరు ఉద్దేశపూర్వకంగా సీఏఏ, ఎన్‌పీఆర్, ఎన్‌ఆర్‌సీకి వ్యతిరేకంగా తప్పుడు ప్రచారాన్ని సాగిస్తున్నారని, అలాంటి వారిపై చర్యలు తీసుకోవాలని ఆ లేఖలో వారు కోరారు.

సీఏఏ, ఎన్‌పీఆర్, ఎన్‌ఆర్‌సీలకు వ్యతిరేకంగా జరుగుతున్న నిరసలను కేంద్ర ప్రభుత్వం సీరియస్‌గా తీసుకోవాలని, దేశంలోని ప్రజాస్వామ్య వ్యవస్థలను పరిరక్షించాలని ఆ లేఖలో వారు రాష్ట్రపతిని కోరారు. ఇలాంటి నిరసనల వెనుక ఉన్న శక్తులపై కఠిన చర్యలు తీసుకోవాలన్నారు. దేశానికి హానికలిగించే కుతంత్రాలు, ప్రజల్లో భయాందోళనలు సృష్టించే ఉద్దేశాలు ఈ చర్యల వెనుక ఉన్నాయని వారు అభిప్రాయపడ్డారు. ఇందువల్ల హింస తలెత్తి, ప్రభుత్వ, ప్రజా ఆస్తులు ధ్వంసమయ్యే అవకాశం ఉందన్నారు. ఈ నిరసనల వల్ల భద్రతా పరమైన సమస్యలు తలెత్తుతాయని, ఇది మన దేశానికి మంచిది కాదని పేర్కొన్నారు. భారత ప్రభుత్వ విధానాలను వ్యతిరేకించే ఇలాంటి నిరసనల

# ఏపీలో రైల్వే అభివృద్ధికి సహకరించండి

### రైల్వే స్టాండింగ్ కమిటీ సమావేశంలో కేంద్రాన్ని కోరిన ఎంపీ రెడ్డప్ప



ఢిల్లీ: రాష్ట్రంలో పలు రైల్వే అభివృద్ధి పనులకు సహకరించాలని కేంద్రాన్ని కోరామని వైఎస్సార్‌సీపీ ఎంపీ రెడ్డప్ప తెలిపారు. సోమవారం ఆయన రైల్వే స్టాండింగ్ కమిటీ సమావేశంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఢిల్లీలో మీడియాతో మాట్లాడుతూ.. కడప- బెంగుళూరు, చిత్తూరు-బెంగుళూరు మార్గాలకు ఇప్పటి వరకు నిధులు కేటాయించలేదని వెంటనే నిధులు కేటాయించాలని కోరినట్లు ఆయన తెలిపారు. కుప్పం నియోజకవర్గంలో అండర్ బ్రిడ్జి లేకపోవడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని.. వెంటనే బ్రిడ్జి నిర్మించాలని కోరామన్నారు. చిత్తూరు రైల్వేస్టేషన్‌లో అన్ని ఎక్స్‌ప్రెస్ రైళ్లకు హాల్ట్ ఇవ్వాలని విజ్ఞప్తి చేశామని పేర్కొన్నారు. అమరావతి నుంచి ఢిల్లీకి రాజధాని ఎక్స్‌ప్రెస్ రైలును కేటాయించాలని అడిగామన్నారు. విశాఖ రైల్వే జోన్ పనులు వేగవంతం చేయాలని కూడా ప్రస్తావించామని ఎంపీ రెడ్డప్ప పేర్కొన్నారు.

# అవంతీ లో అవగాహన సదస్సు



భీమునిపట్నం: తగరపువలస అవంతి ఇంజనీరింగ్ కళాశాలలో డిమెస్టి ఫెయింగ్ డేటాసైన్స్, ఆర్టిఫిషియల్ ఇంటలిజెన్స్ మెషిన్ లెర్నింగ్, సైబరస్ సెక్యూరిటీ సదస్సు సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిధిగా విచ్చేసిన ఎజిస్ స్కూల్ ఆఫ్ డేటా సైన్స్ ,సైబర్ సెక్యూరిటీ,బ్లాక్ చెన్ సంస్థ సి ఇ ఓ భూపెన్ డహేరియా మాట్లాడుతూ టెక్నాలజీ మంచికోసం ఉపయోగించాలని కోరారు. ఇటీవల ఈ సంస్థ గ్రహంబెల్ 2020 అవార్డు సాధించిందని చెప్పారు. గౌరవ అతిథిగా హాజరైన రాష్ట్ర పర్యాటక శాఖ మంత్రి ముత్తంశెట్టి శ్రీనివాసరావు మాట్లాడుతూ విద్యార్థులు రోజు రోజు కి అబివృద్ధి చెందాలని టెక్నాలజీ మంచి కోసం ఉపయోగించాలని అంతేగాని చెడు కోసం ఉపయోగించకూడదని తెలిపారు. చెడు వినకు,చెడు అనకు,చెడు మాట్లాడకు అనేవి ప్రతి ఒక్కరూ కలిగి ఉండాలని తెలిపారు. మైండ్ ను మంచి ఆలోచనలతో నింపి ఉంచలని కోరారు. మిషన్ ను నమ్మండి కానీ ఆమిషన్ మీదే పూర్తిగా ఆధారపడి ఉండకూడదని తెలిపారు. ఎప్పుడూ మంచి ఆలోచనలు కలిగి ఉండడాని కి యోగా చాలా ఉపయోగపడుతుందని చెప్పారు. దీనికి సంబంధించిన పోస్టర్ ను విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ ఎస్.వి.ఎస్ గణేష్, హెచ్ ఆర్ డైరెక్టర్ చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాటశాల విద్యార్థులకు ఐడి కార్డ్స పంపిణి




భీమునిపట్నం: భీమిలి మండలం చిప్పాడ దీవిస్ యజమాన్యం సోమవారం మండలం లో ఉన్న 104 ప్రభుత్వ పాటశాల విద్యార్థులకు గుర్తింపు కార్డు లను దీవిస్ డైరెక్టర్ మధుసూదనరావు అందజేసారు. మొదటిగా చిప్పాడ పంచాయతీ కొసనివానిపాలెం ఎం.పి.పి స్కూల్ విద్యార్థులకు అందజేసారు.ఈ కార్యక్రమం లో దీవిస్ సి ఎస్ ఆర్ ఆఫీసర్ ఇ. శ్రీనాగరాజు,స్కూల్ సిబ్బంది విద్యార్థులు పాల్గొన్నారు.

# నేడు నరేంద్ర నగర్ లో కంటివెలుగు

కంచరపాలెం : వై .ఎస్ .ఆర్ కంటి వెలుగు కార్యక్రమంలో బాగంగా జీవీఎంసీ 40 వ వార్డు పరిది నరేంద్ర నగర్ వార్డు సచివాలయం కార్యలయం వద్ద మంగళ వారం ఉదయం కంటివెలుగు కార్యక్రమం నిర్వహిస్తునట్లు వార్డు సచివాలయం నిర్వహకులు తెలియజేసారు.

ఈమేరకు 60 సంవత్సరాలు పై బడ్డ అవ్వ , తాతలకు ఉచితంగా వైద్య పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. ప్రతి అవ్వ , తాతలు ఉచిత కంటి వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని విజ్ఞప్తి చేశారు ...

## సమస్యగా మారిన సచివాలయం మ్యాపింగ్

### పని చేయని సర్వర్లు

### తలలు పట్టుకుంటున్న గ్రామ వాలంటరీలు



కంచరపాలెం : వార్డు సచివాలయం పరిది లో చేపట్టిన సచివాలయం మ్యాపింగ్ తలనొప్పిగా మారాయి. ఈమేరకు జీవీఎంసీ 40 వ వార్డు పరిధి లో వున్న సచివాలయలో సోమవారం ఉదయం సర్వర్లు పనిచేయక పోవడంతో గ్రామ వాలంటరీలు తలలు పట్టుకుంటున్నారు. దింతో రొజుల తరబడి లబ్ది దారుల ఇంటి చుట్టూ ప్రదక్షణలు చేయవలసి వస్తుందని వాలంటరీలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఒక పక్క లబ్దిదారులకు పెంక్షన్ అలాగే సచివాలయం మ్యాపింగ్ పనులు గ్రామ వాలంటరీలు నిర్వహించేవిధంగా చర్యలు చేపట్టిన అదికారులు అందుకు సంబందించి హేండ్రెడ్ స్మార్ట్ ఫోన్ లను వాలంటరీలకు ఇచ్చి సర్వే నిర్వహిస్తున్నారు. అయితే ఫోన్ లను ఇచ్చారు తప్పితే ఇప్పటివరకు సిమ్ కార్డులు ఇవ్వకపోవడంతో చేసేది లేక వాలంటరీలు తమ మొబైల్ ఫోన్ లలో హాట్స్ స్పాట్ ద్వార లబ్ది దారుల వివరాలు మ్యాపింగ్ చేస్తున్నారు. కొన్ని ప్రాంతల్లో వారి నెట్ వర్క్ రాకపోవడం, మరి కొన్ని ప్రాంతల్లో సర్వర్లు మొరాయించడం తో వాలంటరీలతో పాటుగా లబ్ధిదారులు తీవ్ర ఇబ్బందులను ఎదుర్కుంటున్నారు.

## నేషనల్ ఛాంపియన్‌షిప్‌కు యానాం బాల్‌బాడ్మింటన్ క్రీడాకారులు

యానాం: తమిళనాడులోని ఈనెల 17 నుంచి 21తేదీవరకు ఓల్ మహాబలిపురంలోని సెయింట్ జోసఫ్ గ్రూప్ ఆఫ్ ఇనిస్టిట్యూషన్స్ లో జరిగే 65వ సీనియర్ నేషనల్ బాల్బడ్మింటన్ ఛాంపియన్‌షిప్పు యానాం ఎఎ బాడ్మింటన్ క్లబ్ క్రీడాకారులు ఎంపికయ్యారని క్లబ్ సెక్రటరీ కాపగంటి అనూరాధ ఆదర్శ శేష సుమన్ ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా రెడిలోవ నరేష్, కర్రి సూకేట వర్చలు ఎంపికయినట్లు కార్యదర్శి కరుణాకరన్ తెలిపారు.

మొదటి పేజీ తరువాయి

## నైపుణ్య వికాస కేంద్రంగా ఆంధ్రప్రదేశ్

సీఎం చెప్పారు. విశాఖలో ఐటీ రంగానికి సంబంధించిన హై ఎండ్ స్కిల్ సెంటర్ ఏర్పాటు చేయాలని సీఎం వైఎస్ జగన్ ఆదేశించారు. దీనికి అనుబంధంగా సెంట్రల్ ఆంధ్ర, రాయలసీమ ప్రాంతాల్లో మరో 2 సంస్థల్ని ఏర్పాటు చేయాలని అన్నారు. ఇంజనీరింగ్‌లో ఉత్తమ ప్రతిభ కనపరిచిన విద్యార్థులకు వీటిల్లో ప్రవేశం కల్పించి వారిని మరింత అత్యుత్తమంగా తీర్చిదిద్దాలని ఆయన స్పష్టం చేశారు. వీటికి సంబంధించి 45 రోజుల్లోగా భూముల గుర్తింపు, ఆర్థిక వనరుల సమీకరణ పూర్తి కావాలని సీఎం ఆదేశాలు జారీ చేశారు. సీఎం క్యాంపు కార్యాలయంలో జరిగిన ఈ సమీక్షలో.. పరిశ్రమలశాఖ మంత్రి మేకపాటి గౌతమ్‌రెడ్డి, స్కిల్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ చైర్మన్ చల్లా మధుసూదన్‌రెడ్డి, ఇతర అధికారులు పాల్గొన్నారు.

## రైతు బజార్ల అభివృద్ధికి ప్రభుత్వం కృషి

సామాన్యులకు రూ. 25లకే ఉల్లిపాయలు అందించడం ద్వారా చక్కటి ఫలితాలు వచ్చాయన్నారు. నిత్యవసర వస్తువుల ధరలు నియంత్రించే విధంగా మార్కెట్ ధరలను ఎప్పటికప్పుడు గమనిస్తూ రైతు బజారులకు వచ్చే వినియోగదారులకు సరసమైన ధరలకు అందుబాటులో ఉండే విధంగా పనిచేయాలన్నారు. ప్రభుత్వం అన్ని వర్గాల ప్రజలకు అనేక సంక్షేమ కార్యక్రమాలు చేపడుతుందని అదే తరహాలో రైతు బజార్ల అభివృద్ధికి మరింత కృషి చేస్తుందన్నారు. రైతు బజార్లలో పనిచేసే సిబ్బంది సంక్షేమం కూడా ప్రభుత్వం పరిశీలిస్తుందని తదనుగుణంగా సిబ్బంది పనిచేసి రైతు బజారుల అభివృద్ధికి మరింత కృషి చేయాలని మంత్రి కన్నబాబు ఎస్టేట్ అధికారలకు పలు సూచనలు చేసారు.

## చంద్రబాబు అవినీతి నోటీసులతో 'దేశం' నేతలకు భయంపట్టుకుంది

ప్రతిపక్ష నేత చంద్రబాబు అవినీతి బాగోతంపై ఐటీ శాఖ ఇచ్చిన నోటీసులతో టీడీపీ నేతలకు భయం పట్టుకుందని విమర్శించారు. ప్రెస్‌నోట్‌లో రెండు వేల కోట్ల అక్రమ లావాదేవీలు జరగాయని పేర్కొంటే.. ఎక్కడ రెండువేల కోట్లు ఉన్నాయని యనమల రామకృష్ణుడు అంటున్నారని దుయ్యబట్టారు. యనమలను స్వయం ప్రకటిత మేధావిగా అమర్‌నాథ్ అభివర్ణించారు. యనమలకు పంటి నొప్పితో పాటు కంటి చూపు కూడా పోయిందని.. ఐటీ ప్రెస్ నోట్ ఇచ్చింది వైఎస్సార్‌సీపీ కాదని.. కేంద్ర ఐటీ శాఖ ఇచ్చిందని ఆయన పేర్కొన్నారు.

ఆ ధైర్యం ఉందా..?

రెండు వేల కోట్ల టర్నోవర్ లేని కంపెనీల పెట్టి ఆర్థిక లావాదేవీలు జరిపారని స్పష్టంగా ప్రెస్‌నోట్‌లో ఐటీ అధికారులు పేర్కొన్నారని.. చంద్రబాబు అండ్ కో, ఎల్లో మీడియాకు కనిపించడం లేదా అని అమర్‌నాథ్ ప్రశ్నించారు. 'ఐటీ అధికారులు మీద పరువు నష్టం దావా వేసే ధైర్యం చంద్రబాబుకు ఉందా.. ఆయన ఆస్తులు మీద సీబీఐ విచారణ జరపమని కోరే ధైర్యం టీడీపీ నేతలకు ఉందా.. కొంతమంది చంద్రబాబు చెంచా నేతలు వైఎస్సార్‌సీపీపై విమర్శలు చేస్తున్నారని' ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. ఐటీ దాడులపై చంద్రబాబు, ఆయన కుమారుడు లోకేష్ ఎందుకు మౌనంగా ఉన్నారో సమాధానం చెప్పాలన్నారు.

అర్ధరాత్రి కూడా మీడియా సమావేశాలు పెట్టే ఆయన ఎక్కడ..?

'అర్ధరాత్రి పూట కూడా మీడియా సమావేశాలు పెట్టే చంద్రబాబు ఎక్కడున్నారు..? చంద్రబాబు దత్త పుత్రుడు పవన్ ఎందుకు నోరు మెదపడం లేదు. చంద్రబాబుకు వెన్నుపోటు పొడిచేందుకు సహచర నేతలు సిద్ధంగా ఉన్నారు. కనీసం ఓటుకు నోటు మీద అయిన విచారణ కోరే ధైర్యం ఉందా..? జయము జయము చంద్రన్న పాటలు కాదు.. జైలు జైలు చంద్రన్న పాటలు వేసుకోవాలని' ఎద్దేవా చేశారు. ఈడీ, సీబీఐను రాష్ట్రంలోకి రాకుండా అడ్డుకుంది చంద్రబాబేనన్నారు. హైదరాబాద్‌కు ఎందుకు ఆయన రాత్రికి రాత్రే ఆయన పారిపోయారని అమర్‌నాథ్ ప్రశ్నించారు.

ప్రజలతోనే పొత్తు..

తమకు ఏ పార్టీతోనూ పొత్తు అవసరం లేదని.. ప్రజలతోనే పొత్తు అని అమర్‌నాథ్ స్పష్టం చేశారు. ఐటీ దాడులు నుంచి ద ృష్టి మళ్లించడం కోసం బీజేపీతో పొత్తు అంటూ ఎల్లో మీడియా వార్తలు రాస్తోందని మండిపడ్డారు. హోదా ఇస్తేనే ఏ పార్టీతో అయినా పొత్తు ఉంటుందని సీఎం జగన్ స్పష్టంగా చెప్పారని గుర్తు చేశారు. రెండువేల రూపాయలకు నైతికత అమ్మేసుకున్నారని ప్రజలను కించపరిచే విధంగా పవన్ కల్యాణ్ మాట్లాడుతున్నారని.. ఆయన భీమవరంలో 50 కోట్లు ఖర్చు చేయలేదా అంటూ అమర్‌నాథ్ దుయ్యబట్టారు.

## సీఏఏకు మద్దతుగా రాష్ట్రపతికి 154 మంది ప్రముఖుల లేఖ

వల్ల దేశ ఐక్యత, సమగ్రతకు భంగం వాటిలో ప్రమాదం ఉందన్నారు. రాష్ట్రపతికి లేఖ రాసిన ప్రముఖుల్లో వివిధ కోర్టులకు చెందిన 11 మంది మాజీ న్యాయమూర్తులు, 24 మంది విశ్రాంత ఐఏఎస్ అధికారులు, 11 మంది మాజీ ఇండియన్ ఫారిన్ సర్వీస్ అధికారులు, 16 మంది విశ్రాంత ఐపీఎస్‌లు, 18 మంది మాజీ లెఫ్టినెంట్ జనరల్స్ ఉన్నారు.

# పేదల పెన్నిధి జగన్ మోహన్ రెడ్డి



శ్రీకాకుళం : రాష్ట్ర ముఖ్య మంత్రి వై.యస్.జగన్ మోహన్ రెడ్డి పేదల పెన్నిధి అని రాష్ట్ర శాసన సభాపతి తమ్మినేని సీతారాం అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బియ్యం కార్డుల పంపిణీ కార్యక్రమం పొందూరు మండలం కృష్ణాపురం పంచాయతీ గారపేటల శాసన సభాపతి సోమ వారం జరిగింది. ఈ కార్యక్రమంలో శాసన సభాపతి తమ్మినేని సీతారం పాల్గొని పంపిణీ చేసారు. ఈ సందర్భంగా శాసన సభాపతి మాట్లాడుతూ పేద ప్రజానీకానికి అనేక కార్యక్రమాలను జగన్ మోహన్ రెడ్డి నేతృత్వంలోని రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తుందన్నారు. పేదలకు బియ్యం కార్డును పంపిణీ చేయడం జరుగుతుందని చెప్పారు. బియ్యం కార్డుతోపాటు పింఛను కార్డు, ఆరోగ్య కార్డు పంపిణీ చేస్తున్నట్లు సభాపతి చెప్పారు. బియ్యం కార్డుకు దరఖాస్తు చేయని వారు గ్రామ సచివాలయంలో దరఖాస్తు చేయవచ్చని అర్హత మేరకు ఐదు రోజుల్లో కార్డు జారీ చేస్తారని తెలిపారు. గ్రామ సచివాలయాలు విప్లవాత్మకమైన చర్య అన్నారు. సచివాలయాల్లో 541 రకాల సేవలను ప్రజలకు అందించడం జరుగుతుందన్నారు. ప్రతి వాలంటీరు,గ్రామ సచివాలయ ఉద్యోగికి మొబైల్ ఫోన్ అందజేస్తున్నారని, విధులను పక్కాగా నిర్వహించి ప్రజల మన్ననలను పొందాలని కోరారు. బియ్యం కార్డు, పింఛను, ఆరోగ్య కార్డు తదితర అన్ని సేవలను స్థానికంగానే లభిస్తుందని చెప్పారు. ప్రజల సమస్యలు తెలుసుకుని పరిష్కరించుటకు ప్రతి రోజు స్పందన కార్యక్రమాన్ని సచివాలయాల్లో నిర్వహించాలని ప్రభుత్వం సూచనలు చేసిందన్నారు. రాష్ట్రానికి వై.యస్.జగన్ మోహన్ రెడ్డి ముఖ్య మంత్రి కావడం శుభసూచకమని పేర్కొంటూ ప్రజారంజకంగా పాలన సాగిస్తున్నారని తెలిపారు. రైతులకు రైతు భరోసా కార్యక్రమాన్ని చేపట్టగా పేదవారు విద్యకు దూరం కాకూడదని అమ్మఒడి కార్యక్రమం చేపట్టారని చెప్పారు. మత్స్యకారలులకు మత్స్యకార భరోసా, ఇంధనంపై రాయితీ కల్పించారని చెప్పారు. ఈ నెల 15 నుండి 21వ తేదీ వరకు పింఛను, బియ్యం తదితర కార్డుల పంపిణీ జరుగుతుందన్నారు. రాష్ట్రంలో 46 లక్షల మందికి రైతు భరోసా, అమ్మ ఒడి క్రింద 42,33,098 మంది తల్లులకు రూ.15 వేలు చొప్పున చెల్లించామని చెప్పారు. ఉగాది నాటికి పేదలకు ఇళ్ళ పట్టాలు మంజూరు చేయడం జరుగుతుందని చెప్పారు. ప్రతి ఏడాది 6 లక్షల గృహాల నిర్మాణం చేపట్టుటకు ప్రభుత్వం నిర్ణయించిందని ఆయన పేర్కొన్నారు. కంటి వెలుగు కార్యక్రమంలో అవ్వా తాతలకు ఫిబ్రవరి 18న ప్రారంభిస్తున్నారని చెప్పారు. అవ్వా-తాతలకు గ్రామ సచివాలయాల్లో ప్రాధమిక నేత్ర పరీక్షలు నిర్వహిస్తారని చెప్పారు. నాడు - నేడు కార్యక్రమంను ఆసుపత్రులకు విస్తరిస్తరించి అభివృద్ధి చేయనున్నారని ఆయన సీతారాం పేర్కొన్నారు. జగనన్న విద్యా,వసతి దీవెన కార్యక్రమాలను ఫిబ్రవరి 24న ప్రారంభిస్తున్నట్లు ఆయన చెప్పారు.

సంవత్సరానికి రూ.20 వేలు పంపిణీ చేస్తారని దీనిని ఏడాదికి రెండు దఫాలుగా తల్లుల ఖాతాలో వేస్తారని పేర్కొన్నారు. ఫిబ్రవరి 25 నుండి వసతి దీవెన కార్డులు జారీ చేస్తున్నట్లు చెప్పారు. మార్చి నెలలో రజకులు, దర్జీలు, నాయీ బ్రాహ్మణులకు ఆర్థిక సహాయం, కాపు నేస్తం కార్యక్రమాలను ప్రభుత్వం అమలు చేస్తున్నట్లు తెలిపారు.

ఈ కార్యక్రమంలో జిల్లా సరఫరా అధికారి జి.నాగేశ్వర రావు, తహశీల్దారు రామకృష్ణ., తమ్మినేని చిరంజీవి నాగ్, కొంచాడ రమణ మూర్తి, సువ్వారి గాంధీ, పప్పల మున్న, లోలుగు కాంతారావు, గంట్యాడ రమేష్, గార వెంకటరమణ, సురేష్, కోరుకొండ సాయి, గాడు నాగరాజు, బాడన సునీల్, సచివాలయం ఉద్యోగులు, గ్రామా వాలంటీర్స్, తదితర అధికార అనధికారులు పాల్గొన్నారు.

## ఆర్మీలో మహిళా అధికారులందరికీ శాశ్వత కమిషన్ హోదా



### లింగ అసమానత్వపు ధోరణి విడనాడాలి

### సర్వోన్నత న్యాయస్థానం చారిత్రక తీర్పు

న్యూఢిల్లీ : ఆర్మీలో మహిళలకు శాశ్వత కమిషన్ హోదా ఇవ్వాలని, మహిళా అధికారులు కమాండ్ పోస్టింగ్‌కూ అర్హులని సర్వోన్నత న్యాయస్థానం సోమవారం చారిత్రక తీర్పు వెలువరించింది. సర్వీసులో ఎంతకాలం ఉన్నారనే దానితో సంబంధం లేకుండా మహిళా అధికారులందరికీ శాశ్వత కమిషన్ హోదా వర్తిస్తుందని తీర్పులో పేర్కొంది. ఢిల్లీ హైకోర్టు నిర్ణయాన్ని సవాల్ చేస్తూ కేంద్ర ప్రభుత్వం దాఖలు చేసిన పిటిషన్‌పై సుప్రీంకోర్టు స్పందిస్తూ ఆర్మీలో మహిళా అధికారులందరికీ మూడునెలల్లోగా శాశ్వత కమిషన్ హోదాను మంజూరు చేయాలని ఆదేశించింది. పురుషుల మాదిరే మహిళా అధికారుల నియామక నిబంధనలు ఒకేలా ఉండాలని తేల్చిచెప్పింది. శారీరక లక్షణాలను కారణంగా చూపుతూ వారికి శాశ్వత కమిషన్ హోదా నిరాకరించడాన్ని కోర్టు తప్పుపడుతూ లింగ అసమానత్వపు ధోరణిని కేంద్రం విడనాడాలని హితవు పలికింది. మహిళల శారీరక లక్షణాలతో వారి సామర్థ్యాన్ని అంచనావేయడం మహిళలకు, సైన్యానికీ అవమానకరమని జస్టిస్ డీవై చంద్రచూడ్ నేతృత్వంలోని బెంచ్ ఆందోళన వ్యక్తం చేసింది. మహిళా అధికారులను కమాండ్ పోస్టులకు నిరాకరించడం పక్షపాతపూరిత నిర్ణయమని, సమానత్వ హక్కుకు విరుద్ధమని స్పష్టం చేసింది

## టీడీపీలో చేరిన 300 మంది బీజేపీ నేతలు, కార్యకర్తలు

విశాఖపట్నం : మాజీ మంత్రి గంటా శ్రీనివాసరావు ఆధ్వర్యంలో విశాఖ ఉత్తర నియోజకవర్గానికి చెందిన 300 మంది బీజేపీ నేతలు, కార్యకర్తలు టీడీపీలో చేశారు. ఈ సందర్భంగా మాట్లాడిన గంటా పార్టీ పని అయిపోయిందని భావిస్తున్న సమయంలో బీజేపీ నుంచి 300 మంది టీడీపీలో చేరడం శుభపరిణామం అన్నారు. టీడీపీకి పూర్వవైభవం తీసుకురావాలని కార్యకర్తలకు గంటా శ్రీనివాసరావు పిలుపునిచ్చారు. ఇదే మాదిరిగా రాష్ట్ర వ్యాప్తంగా చేరికలు జరిగి పార్టీ మరింత బలపడాలని ఆశిస్తున్నానని అన్నారు. ప్రస్తుత చేరికలు రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలకు మరింత బలాన్ని ఇస్తుందని అన్నారు. ఈనెల 19 నుంచి వార్డుల వారీగా 45 రోజుల పాటు ప్రజా చైతన్య యాత్రలు నిర్వహిస్తామని గంటా తెలిపారు. అయితే తాము టార్గెట్ చేసి ఎవరినీ పార్టీలోకి చేర్చుకోవడం లేదని స్పష్టం చేశారు. భవిష్యత్తులో అన్ని పార్టీల నుంచి టీడీపీలోకి చేరికలుంటాయని పేర్కొన్నారు.

## సత్యదేవుని నిత్య అన్నదాన పధకానికి రూ.లక్ష విరాళం



అన్నవరం : తూ.గో. జిల్లా ప్రముఖ పుణ్య క్షేత్రము అన్నవరం శ్రీ వీరవేంకట సత్య నారాయణ స్వామివారి దేవస్థానంలో ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న నిత్య అన్నదాన పధకానికి పశ్చిమ గోదావరి జిల్లా కొవ్వూరు కు చెందిన జమ్ముల.మెహర్ చైతన్య రూ.1,00,001/- విరాళమును దేవస్థానం ఏఈవో ప్రసాద్ కు అందజేసి దీనిపై వచ్చు వడ్డీ తో ప్రతీ సంవత్సరం ఫిబ్రవరి 19వ తేదీన జమ్ముల.శ్రీ వెంకట జగన్నాధరావు పేరున అన్నదానం జరిపించవలసినదిగా కోరారు.ఈ సందర్భంగా దాతలను ఏఈవో ప్రసాద్ అభినందించారు.

## శ్రీవారి మెట్ల మార్గంలో చిరుత కలకలం..

### దుప్పిని చంపి తిన్న చిరుత .. భయాందోళనలో భక్తులు



తిరుమల: శ్రీవారి మెట్టు మార్గంలో చిరుత కదలిక కలకలంరేపింది. చంద్రగిరి మండలం శ్రీవారిమెట్టు మార్గంలోని 270 మెట్టు దగ్గర దుప్పిని చిరుత చంపి తినింది. సోమవారం మెట్లపై దుప్పి, రక్తపు మరకలు చూసిన భక్తులు షాక్ తిన్నారు. వెంటనే అధికారులకు సమాచారం ఇవ్వగా.. వారు దుప్పిని అక్కడి నుంచి తొలగించారు.. మెట్లను శుభ్రం చేశారు.

ముందస్తు జాగ్రత్తగా మెట్టు మార్గంలో కొద్దిసేపు భక్తుల్ని అధికారులు అనుమతించలేదు. మెట్ల దగ్గర భద్రతను కట్టుదిట్టం చేసి తర్వాత అనుమతించినట్లు తెలుస్తోంది. చిరుత సంచరిస్తుందని తెలియడంతో భక్తులు భయాందోళనల్లో ఉన్నారు. భక్తులు తిరుమలకు వెళ్లేందుకు రోడ్డు మార్గంతో పాటూ మరో రెండు మార్గాలు ఉన్నాయి.

రెండు మార్గాల్లో అలిపిరి, మెట్టు మార్గాలు ముఖ్యమైవని.. నడకదారిన తిరుమలకు వెళ్లాలనుకునే మెట్టు, అలిపిరి వెళ్లి తిరుమలకు బయల్దేరతారు. మెట్టు మార్గం ద్వారా తిరుమలకు చేరుకోవాలంటే.. అంతా అటవీ ప్రాంతం ఉంటుంది, జంతువులు సంచరిస్తుంటాయి. అందుకే రాత్రి వేళల్లో ఈ మార్గంలో భక్తుల్ని అనుమతించరు.

# పట్టుదలే విజయానికి కారణం

- శ్రీ చైతన్య పాఠశాల ప్రిన్సిపాల్ సూర్యనారాయణమూర్తి
- అబాకస్ పరీక్షలో శ్రీచైతన్య విద్యార్థిని ఘన విజయం




నర్సీపట్నం: నర్సీపట్నం శ్రీచైతన్య ఆంగ్ల మాధ్యమ పాఠశాలకు చెందిన కోమాకుల లలితా చాందిని చెన్నైలో జరిగిన అబాకస్ పరీక్షలో ప్రథమ బహుమతి కైవసం చేసుకుంది. ప్రతిష్టాత్మక సంస్థ గజ్మా(గ్లోబల్ అసోసియేషన్ జపనీస్ సోరబన్ అండ్ మెంటల్ అర్ధమెటిక్స్) వారు నిర్వహించిన అబాకస్ పరీక్షలో తమ విద్యార్థిని ఎంపికై ప్రథమ స్థానంలో నిలిచినందుకు గర్వంగా ఉందని పాఠశాల ప్రిన్సిపాల్ మండ సూర్యనారాయణ మూర్తి హర్షం వ్యక్తం చేశారు. గణిత ఉపాధ్యాయురాలు కె.గోవిందమ్మ ప్రత్యేక శిక్షణ, ఉపాధ్యాయుల ప్రోత్సాహం వల్ల మాత్రమే తను ప్రథమ బహుమతి గెలుచుకున్నట్లు చాందిని తెలియజేసింది.

ఉత్తరాంధ్ర ఏజీఎం సురేష్, ప్రాంతీయ సంచాలకులు మాకిరెడ్డి రమణ లలితా చాందినికు ప్రత్యేక అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ప్రాథమిక పాఠశాల ఇన్‌చార్జ్ నాగమైథిలి, లక్ష్మణ్, డీన్ నారాయణరావు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# ఘనంగా జరిగిన ఇగ్నో స్నాతకోత్సవం




విశాఖపట్నం: ఇందిరా గాంధీ జాతీయ సార్వత్రిక విశ్వవిద్యాలయం (ఇగ్నో), 33వ స్నాతకోత్సవం ఆంధ్రప్రదేశ్ లోని విజయవాడ, విశాఖపట్నం రెండు ప్రాంతీయ కేంద్రాలకు కలిపి సంయుక్తంగా విజయవాడలో నిర్వహించారు.

సోమవారం మధ్యాహ్నం 12 గంటలకు విజయవాడ లోని స్థానిక కె.బి.యన్ కళాశాల లైబ్రరీ హాల్ లో జరిగిన స్నాతకోత్సవంలో ఆచార్య నాగార్జున విశ్వవిద్యా లయం ఉపకులపతి ఆచార్య పట్టేటి రాజశేఖర్ గౌరవ అతిధి గా పాల్గొని స్నాతకోపన్యాసం చేసారు. ఆయన మాట్లాడుతూ విద్యార్థుల నిజమైన జీవిత ప్రయాణం డిగ్రీలు సాధించిన తర్వాతే మొదలౌతుందని, కష్టపడి సంపాదించుకున్న డిగ్రీలను మానవీయ విలువలతో కూడిన సంతృప్తి కరమైన జీవితాన్ని సంపాదించు కొనేందుకు ఉపయోగించు కోవాలని అన్నారు. విశాఖపట్నం ప్రాంతీయ కేంద్ర సంచాలకులు డా. ఎస్. రాజా రావు, విజయవాడ ప్రాంతీయ కేంద్రం ఇన్ చార్జ్ ప్రాంతీయ సంచాలకులు డా. కె. సుమలత, తమ తమ ప్రాంతీయ కేంద్రాల విజయాల్ని, లక్ష్యాలని సభకు అందించారు. స్నాతకోపన్యాసం అనంతరం గౌరవ ఉపకులపతి ఆచార్య పట్టేటి రాజశేఖర్ అర్హత పొందిన విద్యార్థులకు పట్టాలు అందచేశారు. విశాఖపట్నం ప్రాంతీయ కేంద్ర సహాయ ప్రాంతీయ సంచాల కులు డా. గోనిపాటి ధర్మారావు నిర్వహించిన ఈ కార్యక్రమములో విజయవాడ ప్రాంతీయ కేంద్ర సహాయక ప్రాతీయ సంచాలకులు డా. బి. ప్రసాద్ బాబు వందన సమర్పణ చేశారు.

ఈ కార్యక్ర మములో ఇగ్నో అధికారులు, అధ్యయన కేంద్ర సమన్వయకర్తలు, అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బం ది సభను విజయవంతము చేశారు.

# నర్సీపట్నం శాఖా గ్రంధాలయానికి 48 పుస్తకాల సరఫరా



నర్సీపట్నం: గ్రంధాలయాధికారి ఎన్.రాజబాబు తెలిపారు. సోమవారం ఆయన మాట్లాడుతూ పాఠకుల కోరిక మేరకు సరఫరా చేసిన వాటిలో భారతదేశ చరిత్ర, ఆంధ్రప్రదేశ్ చరిత్ర, విజయానికి ఐదు మెట్లు, అర్థమెటిక్, సచివాలయ పోటీ పరీక్షలకు సంబంధించిన పుస్తకాలు, భగవద్గీత, భారత రాజ్యాంగం, ఇండియన్ ఎకానమీ తదితర పుస్తకాలు ఉన్నట్లు ఆయన తెలిపారు. వీటిని పాఠకులు సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.

# 24, 25 తేదీలలో గీతం వేదికగా ఎన్ఎస్ఎస్ రాష్ట్ర యువజనోత్సవాలు

సాగర్‌నగర్: గీతం డీమ్డ్ విశ్వవిదాయలయం వేదికగా ఈ నెల 24, 25 తేదీలలో జాతీయ సేవా పథకం (ఎన్ఎస్ఎస్) రాష్ట్ర స్థాయి యువజనోత్సవాలను నిర్వహించనున్నట్లు ఎన్ఎస్ఎస్ కో-ఆర్డి నేటర్ డాక్టర్ ఎ.శ్రీనివాస్ తెలిపారు. రాష్ట్రంలోని వివిధ విశ్వవిద్యాలయాల నుంచి దాదాపు 2000 వేల మంది ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు ఈ ఉత్సవాలుకు హజరయ్యే అవకాశం ఉన్నట్లు తెలిపారు. ఎన్ ఎస్ ఎస్ రాష్ట్రస్థాయ యువజనోత్సవాలు బాగంగా వ్యాసరచిన, క్విజ్, మిమిక్రి, రంగోలీ, పోస్టర్ పెయింటింగ్, డిబేట్, సోలో సాంగ్స్, సోలో ఇన్‌స్ట్రిమెంట్, క్లాసికల్ డ్యాన్స్ తదితర పోటీలను నిర్వహింస్తామన్నారు. రాష్ట్ర స్థాయి యువజనోత్సవాలలో పాల్గోని గీతం జట్టును ఎంపిక చేసినట్లు ఆయన వెల్లడించారు.

# తాసిల్దార్ కార్యాలయం కలెక్టర్ ఆకస్మిక తనిఖీ



విశాఖపట్నం: నగరంలోని విశాఖపట్నం (రూరల్) తహసిల్దార్ కార్యాలయాన్ని సోమవారం జిల్లా కలెక్టరు వి వినయ్ చంద్ ఆకస్మిక తనిఖీ చేశారు. పేదలందరికీ ఇల్లు పథకం లో స్థల సేకరణ, పట్టాల పంపిణీ లకు సంబంధించి రికార్డులను పరిశీలించారు. కార్యాలయ రికార్డులను క్షుణ్ణంగా తనిఖీ చేసి సిబ్బందికి ఆదేశాలు ఇచ్చారు. ధ్రువపత్రాలు జారీ స్పందన దరఖాస్తులు పై తీసుకున్న చర్యలను తనిఖీ చేశారు. కలెక్టర్ తో పాటు విశాఖపట్నం రెవిన్యూ డివిజనల్ అధికారి పెంచల కిషోం పాల్గొన్నారు. తాసిల్దార్ ఆర్ నరసింహ మూర్తి కార్యాలయ నిర్వహణపై కలెక్టర్ కు తెలియజేశారు.

# సామాజిక పింఛన్లు వెంటనే పురుద్ధరించాలి



నర్సీపట్నం: అయ్యన్న యువసేన అధ్యక్షులు చింతకాయల విజయ్, మాజీ మున్సిపల్ కౌన్సిలర్లు ఆధ్వర్యంలో నర్సీపట్నం నియోజక వర్గంలో అర్హులైన వారికి అక్రమంగా తొలగించిన సామాజిక పింఛన్లను వెంటనే పునరుద్ధరించాలని కోరుతూ సోమవారం స్పందన కార్యక్రమంలో ఆర్డీవో కార్యాలయ ఏఒ సూర్యనారాయణకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా విజయ్ మాట్లాడుతూ నర్సీపట్నం నియోజక వర్గంలో సుమారు 2400 మంది లబ్దిదారులకు వృద్ధాప్య, వితంతువు, వికలాంగులు, ఒంటరి మహిళ, కల్లు గీత కార్మికుల సామాజిక పింఛన్లు తొలగించడం వలన వారు వీధిన పడ్డారన్నారు. ఈ విషయంపై నర్సీపట్నం. నాతవరం, గొలుగొండ, మాకవరపాలెం మండలాలతో పాటు నర్సీపట్నం మున్సిపాల్ సంబంధించిన అధికారులకు వినతిపత్రం అందజేశారు. అయినా ఎటువంటి చర్యలు తీసుకోలేదన్నారు. ఈ విధంగా చేయడం వలన లబ్ధిదారులకు మానసిక క్షోభకు గురై మరణించడం ఇటీవల పత్రికలలో చూస్తున్నామన్నారు. స్థానిక ఎమ్మెల్యే గణేష్ రివ్యూ చేసి తొలగించిన పింఛన్లలో 80 శాతం పైగా అర్హులు ఉన్నారని పత్రికల ద్వారా తెలిపారన్నారు. కావున పింఛన్ లబ్దిదారులకు వెంటనే పింఛన్‌లు పునరుద్ధరించడంతో పాటు పింఛన్లు తొలగించదానికి కారకులైన అధికారులపై చర్యలు తీసుకోవాలని కోరామన్నారు. ఈ కార్యక్రమంలో నర్సీపట్నం మున్సిపల్ మాజీ కౌన్సిలర్లు, టీడీపీ నాయకులు, తొలగించబడిన పింఛన్లు దారులు పాల్గొన్నారు.

# స్పోర్ట్స్ నర్సరీ కొరకు ప్రవేశానికి ఎంపికలు



నర్సీపట్నం: ఆంధ్రప్రదేశ్ స్పోర్ట్స్ అథారిటీ, విజయవాడ వారు ప్రసిద్ధ క్రీడలకు సంబంధించి 8 నుంచి 12 సంవత్సరాల వయస్సు గల వారికి స్పోర్ట్స్ నర్సరీ కింద ప్రతిపాదనలు కోరడం జరిగిందని జిల్లా క్రీడా ప్రాదికార సంస్థ ముఖ్య క్రీడా శిక్షకులు ఎస్.సూర్యారావు తెలిపారు .ఈ సందర్భంగా ఆయన స్థానిక విలేకరులతో మాట్లాడారు. నర్సీపట్నం బాక్సింగ్ క్రీడలకు ప్రాచుర్యం పొందిందన్నారు. విశాఖజిల్లాలో క్రీడా ప్రాధికార సంస్థకు సంబంధించి కెవికె స్టేడియం, ఓపెన్ గ్రౌండ్, శిక్షణ కొరకు బాక్సింగ్ కోచ్ అందుబాటులో ఉన్నారన్నారు. దీనికి సంబంధించి జిల్లా క్రీడా ప్రాధికార సంస్థ, విశాఖపట్నం బాక్సింగ్(బాయ్స్, గర్ల్స) విభాగాల్లో నర్సీపట్నంలో స్పోర్ట్స్ నర్సరీ కొరకు ప్రవేశానికి ఈ నెల 19 ఉదయం 9 గంటలకు నుండి 1 గంటల వరకు ఎన్టీఆర్ మినీస్టేడియంలో ఎంపికలు జరుగుతాయన్నారు. కావున పైన తెలిపిన అర్హత గల వారు పుట్టిన తేదీ ధృవీకరణ పత్రం, ఆధార్ కార్డు, విద్యార్హత ధృవీకరణ పత్రం, పాస్ పోర్టు సైజు పోటీలకు ఎంపికకు హాజరు కావాలన్నారు. మరెన్ని వివరాలకు జిల్లా క్రీడా ప్రాధికార సంస్థ బాక్సింగ్ కోచ్ కె.త్రిమూర్తులు 9247322881, 9332777778కు సంప్రదించాలని ఆయన సూచించారు.

# డయల్ యువర్ కలెక్టర్‌కు 11 కాల్స్



విశాఖపట్నం: సోమవారం కలెక్టర్ కార్యాలయంలో నిర్వహించిన డయల్ యువర్ కలెక్టర్ కార్యక్రమానికి 11 ఫోన్ కాల్స్ వచ్చాయి. విశాఖ నగరం జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి ప్రజలు ఫోన్ చేసి తమ సమస్యలను చెప్పు కున్నారు. జిల్లా సహకార అధికారి ఎండి మిల్టన్ ఫోన్ కాల్స్ కు సమాధానాలిచ్చారు. నాతవరం మండలం వై సి పట్నం నుండి సత్యనారాయణ ఫోన్ చేస్తూ కోర్టు వాయిదా లో ఉన్న భూమికి పట్టాధార్ పాసుపుస్తకం ఇవ్వగా దీనిపై 2018 లో నర్సీపట్నం ఆర్డీవో కు ఫిర్యాదు చేశామన్నారు. ఇప్పటి వరకూ తాసిల్దారు రిపోర్ట్ ఇవ్వనందున ఆర్డీవోఎటువంటి చర్య తీసుకోలేదని దీనిపై కలెక్టర్ తగిన చర్య తీసుకోవలసినదిగా కోరారు. చోడవరం నుండి జలుమూరు కాశీరాజు ఫోన్ చేస్తూ తమ కోపరేటివ్ కాలనీ లో డ్రైనేజ్ వ్యవస్థ లేదని ఫిర్యాదు చేశారు. కసింకోట మండలం నర్సింగ్ పల్లి గ్రామానికి చెందిన ప్రభాకరరావు ఫోన్ చేస్తూ రైతు భరోసా సొమ్ము ఇంతవరకు తన ఖాతాలో పడలేదని ఫిర్యాదు చేశారు విశాలాక్షి నగర్ చెందిన వై రామన్ ఫోన్ చేసి తన గృహంలో గతంలో అగ్ని ప్రమాదం జరిగిందని ఇంతవరకు నష్టపరిహారం ఇవ్వలేదని ఆ ప్రమాదంలో విలువైన డాక్యుమెంట్స్ కూడా కాలిపోయి అని చెబుతూ తగిన చర్య తీసుకోవాల్సిందిగా విన్నవించు కున్నారు.

# విశ్రాంత ఉద్యోగుల గౌ. అధ్యక్షులుగా పి.ఎస్.శాస్త్రి

విశాఖపట్నం: సమాచార పౌర సంబంధాల శాఖ విశ్రాంత ఉద్యోగుల సంఘ గౌరవ అధ్యక్షులుగా పూర్వపు ప్రాంతీయ సమాచార ఇంజనీరు పిడపర్తి సుబ్రహ్మణ్య శాస్త్రిను ఎగ్జిక్యూటివ్ కమిటీ ఎన్నుకున్నారు. అనంతరం సభ్యులు శాస్త్రి ఇంటికి వెళ్లి పి ఎస్ శాస్త్రి, దంపతుల ఆశీర్వాదాలు తీసుకున్నారు. సంఘం విజయవంతంగా పనిచేయాలని ఆకాంక్షిస్తూ ఆయన ఆశీర్వదించారు. కోస్తా జిల్లాలకు చెందిన జోన్ 1, 2 ప్రాంతీయ సమాచార ఇంజనీరుగా పని చేసి 1993 లో పదవీ విరమణ చేసిన శాస్త్రి సమాచార శాఖలో బహుళ అనుభవజ్ఞులైన అధికారి. వీరు తమ ఉద్యోగ కాలంలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్లో అన్ని జిల్లాల్లోనూ పని చేసి ఉన్నారు. సమాచార శాఖ శాస్త్ర వేదిక కాకుండా ప్రభుత్వ నిబంధనలు చట్టాలలో కూడా ఆయన నిష్ణాతులు కావడం విశేషం. ఐఏఎస్ అధికారులు, మంత్రులు ముఖ్యమంత్రులు కూడా ఆయన సలహాలను అడిగేవారు.

# క్యాట్ ఒలింపియాడ్ పోటీ పరీక్షలలో శ్రీ చైతన్య స్కూల్ సత్తా



విశాఖపట్నం: స్థానిక రాంనగర్ లోని శ్రీ చైతన్య పాఠశాల యందు 30 మంది విద్యార్థులు క్యాట్ ఒలింపియాడ్ పోటీ పరీక్షలలో చక్కని ప్రతిభను కనబరిచారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు డి.భాను గణేష్ మాట్లాడుతూ కేట్ నాలెడ్జ్ అసెస్మెంట్ టెస్ట్ లో తమ విద్యార్థులు ఇటువంటి పరీక్షలు వ్రాయడం వలన విద్యార్థులలో నూతనోత్తేజంతో పాటు మేధాశక్తి కూడా పెరుగుతుందని ఐ.ఐ.టి. మొదలైన పోటీ పరీక్షలకు ఎంతగానో ఇవి ఉపయోగపడతాయని తెలియజేసారు. విద్యార్థులకు ప్రత్యేక బహుమతులు మరియు మెడల్స్ అందజేశారు. అత్యుత్తమ ప్రతిభను కనబరిచిన విద్యార్థులకు ఏజీఎం సురేష్, ఆర్ఐ ఆసిబాబు అభినందనలు తెలియజేసారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డీన్ అప్పారావు మరియు ఇతర ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# ఈనెల 23న తెల్లమద్ది పత్రితో అమ్మవారికి అధివాసము



సబ్బవరం: చల్లయ్యమ్మతోట యాతపాలెం గ్రామం, సబ్బవరం మండలం, విశాఖపట్నం జిల్లాలో 2020 ఫిబ్రవరి 23వ తేదీన భువనేశ్వరి సంస్థాన్ ట్రస్ట్ ఆధ్వర్యంలో భువనేశ్వరి అమ్మవారికి తెల్లమద్ది పత్రితో అధివాసమును ఘనంగా ఆరాధనా పీఠంలో గల అమ్మవారి శిలా ప్రతిమకు తెల్లమద్ది పత్రితో అధివాస మహోత్సవమును నిర్వహిస్తున్నట్లు పీఠం మహర్షి ఓంకార ఋషి తెలిపారు. వాకుడు వేరు ముద్దతో శరీరానికి పూయించినా వ్యాధులు నయం అవుతాయి అన్నారు. దీని కషాయం గోరువెచ్చగా వుండగా తాగినా వాతం మంచి స్థితికి వస్తుంది.

ఈ వాకుడు రసంతో తయారు చేసిన పెసరకట్టు తైలానికి ఉసిరికయల రసం చేర్చి సంస్కరించి ఇచ్చినా సర్వకాసులు తగ్గుతాయని అన్నారు. అమ్మవారికి పూజలు నిర్వహించేవారు పసుపుకొమ్ములు, కొబ్బరికాయలు, తులసి, వేప, మర్రి, రేగు, జామి, సీతాఫలాలు, పసుపురంగు చీర, ఎరుపు రంగు జాకెట్టు తదితర పూజాసామగ్రితో వచ్చి అమ్మవారికి పూజలు నిర్వహించి అమ్మవారి కృపకు పాత్రులు కావాలని ఓంకార ఋషి కోరారు.

# మెప్మా ఆర్‌పిలకు మంత్రి క్షమాపణ చెప్పాలి

## ఎంపివి పోలీస్ స్టేషన్ ఎస్.ఐ సూర్యనారాయణను సస్పెండ్ చేయాలి



విశాఖపట్నం: 15-2-2020న మెప్మా ఆర్‌పిలు, తమకు ఉద్యోగ భద్రత కల్పించాలని, 14 నెలల బకాయి వేతనాలు చెల్లించాలని కోరుతూ మంత్రి క్యాంప్ కార్యాలయా(ఇల్లు)నికి సామూహిక వినతిపత్రం ఇచ్చేందుకు మెప్మా ఆర్టీలందరు వెళ్లి గత 6 నెలలుగా పలుమార్లు తమ సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్ళినా స్పందన లేకపోవడంతో స్పష్టమైన హామిని కోరడం జరిగిందని సిటు నాయకుడు సూరీడు తదితరులు డిమాండ్ చేస్తున్నారు. దీనికి ప్రతి స్పందనగా మంత్రి వ్యవహరించిన తీరు, పోలీసులు ప్రవర్తించన తీరు అత్యంత ఆక్షేపనీయం. చట్ట వ్యతిరేకమని నినదించారు.. ఆర్‌పిలను బెదిరించి మంత్రి అక్రమంగా అరెస్టు చేయించారు. మహిళలని చూడకుండా అవమానించారు. ఈ విధంగా సమస్యలను పరిష్కరించకుండా, కక్షసాధింపు చర్యలకు పూనుకున్నారు. ఆర్.పిలను ఎంవిపి పోలీస్ స్టేషన్‌కు తరలించారు. పోలీస్ స్టేషన్‌లో మంత్రి ఆదేశాల మేరకు ఎస్.ఐ సూర్యనారాయణ యూనియన్ గౌరవాధ్యక్షురాలు పి.మణి పట్ల అసభ్యకరంగా అవమానకరంగా ప్రవర్తించారు. ఈ మొత్తం దృశ్యం సిసి కెమెరాల్లో రికార్డు అయ్యింది. ఈ విధంగా పోలీస్ స్టేషన్‌ల్లోనే చట్ట వ్యతిరేకంగా ఎస్.ఐ వ్యవహరించారు. తక్షణం ఎస్.ఐని సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు. ఈ మొత్తం వ్యవహారానికి ఆదేశాలిచ్చిన మంత్రి క్షమాపణ చెప్పాలి. ఆర్‌పిల న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలి, కక్షసాధింపు చర్యలను ఆపాలని డిమాండ్ చేస్తున్నామని వారు హెచ్చరించారు.

# 180 మందికి ఉచిత హోమియో వైద్య శిబిరం

భీమునిపట్నం : స్థానిక చిన్నబజార్, డచ్ రోడ్ నందు ఉన్న కలిగొట్ల స్నిగ్ధశ్రీదేవి ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఉచిత హోమియో వైద్య శిబిరం నిర్వహించారు. ఈ శిబిరంలో సుమారు 180 మంది రోగులను పరీక్షించి ఉచితముగా మందులు ఇచ్చినట్లు ఫౌండేషన్ చైర్మన్ కలిగొట్ల శ్రీరామ చంద్రమూర్తి తెలిపారు. ఈ శిబిరంను డాక్టర్లు. టి జగన్నాథ రావు, టి.మోహనరావులు పేషంట్ లను పరీక్షించారు.

ఈ కార్యక్రమంలో కలిగొట్ల భానోజిరావు, కలిగొట్ల శ్రీనివాసరావు, కె ఎస్ ఎన్ మూర్తి, మొకర శంకర్, గంధ రాము, ఇతర సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన
# ఎల్ఆర్ఎస్ స్కీమ్‌ను సద్వినియోగం చేసుకోవాలి

నర్సీపట్నం : రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఎల్ఆర్ఎస్ స్కీమ్‌ను సద్వినియోగం చేసుకోవాలని నర్సీపట్నం మున్సిపల్ కమిషనర్ టి.కృష్ణవేణి సూచించారు. ఆమె మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రజల సౌకర్యార్థం నూతనంగా ఎల్ఆర్ఎస్ స్కీమ్‌ను అమలు చేయుటకు ఉత్తర్వులు జారీ చేసిందన్నారు. ఎల్ఆర్ఎస్ స్కీము ద్వారా మీరు ఇంతకు ముందు అనుమతి లేని లేఅవుట్లలో కొనుగోలు చేసిన మీ ప్లాట్లను క్రమబద్ధీకరణ చేసుకోవచ్చునన్నారు. అనుమతి లేని లేఅవుట్లలోని ప్లాట్లకు స్థానిక పంచాయతీ వారి ద్వారా గానీ, పురపాలక సంఘం వారి నుండి గానీ భవన నిర్మాణాలకు అనుమతులు మంజూరు చేయబడునన్నారు.

**భారతీయ రైల్వేలు**

**భారత ప్రభుత్వం**
**రైల్వే మంత్రిత్వ శాఖ**
**రైల్వే బోర్డు**

రైల్వే మంత్రిత్వ శాఖ, భారత ప్రభుత్వం డైరెక్టర్ (ప్రాజెక్టులు & ప్రణాళిక), కోల్‌కతా మెట్రో రైల్ కార్పొరేషన్ లిమిటెడ్ (కెఎంఆర్‌సిఎల్), కోల్‌కతా.
వివరణాత్మక ప్రకటన కోసం, దయచేసి **www.indianrailways.gov.in/railwayboard** ని చూడండి. ఎన్‌క్లోజర్‌లతో పాటు దరఖాస్తులు (02 కాపీలు) పంపవచ్చు:
డైరెక్టర్ (డిప్యుటేషన్) రైల్వే మంత్రిత్వ శాఖ (రైల్వే బోర్డు)
రూమ్ నెంబర్ 110-ఎ, రైల్ భవన్, న్యూఢిల్లీ -110001
దరఖాస్తులు స్వీకరించడానికి చివరి తేదీ **05:00 గం.లకు 18.03.2020** న. ఆలస్యంగా స్వీకరించిన దరఖాస్తులు పరిగణించబడవు మరియు ఈ విషయంలో ఎటువంటి కరస్పాండెన్స్ ఇవ్వబడదు.
**526/20**
**వినియోగదారులకు చిరునవ్వుతో సేవలు**

# విజయభాను సంపాదకీయం

## నయా ఉదారవాద యుగం

మార్క్స్, ఏంగెల్స్ మనది బూర్జువాయుగం అని కమ్యూనిస్టు ప్రణాళికలో ఆ వేళ ప్రకటించారు. వారు అలా ప్రకటించి సరిగ్గా 172 ఏండ్లయ్యింది. ఇప్పుడు మనం నయా ఉదారవాద యుగంలో ఉన్నాం. అలాగే పెట్టుబడిదారీ విధానం ముదిరి నయా ఉదారవాదం అయింది. అది బోర విరుచుకొని విజయగర్వంతో విర్రవీగుతున్న కాలం మనది. యూరప్, అమెరికాల్లో ఈ విధానం మొదలై నాలుగు దశాబ్దాలైంది. ఇక్కడ మన పాలకులు దాన్ని మూడు దశాబ్దాల క్రితం కౌగిలించుకొన్నారు. ఈ వ్యవస్థకు తిరుగులేదనీ, దీనికంటే మెరుగైన వ్యవస్థ ఏదీ లేదనీ సోషలిజం పూర్తిగా విఫలమైందనీ చెప్పే ప్రచారాలతో నయా ఉదారవాదులు ప్రపంచవ్యాప్తంగా ఊదరకొడుతున్నారు. ప్రజలు తమ జీవితానుభవానికి వ్యతిరేక దిశలో ఆలోచించేట్టుగా చేయడమే ఆ ప్రచారాల లక్ష్యం. ప్రచారసాధనాల్లో అత్యధిక శాతం నయా ఉదారవాదుల చేతుల్లోనే ఉన్నాయి. అవి నిజాల మధ్య అబద్ధాలను జొప్పించి ప్రజల బుర్రలను పాడుచేస్తున్నాయి. వారిని తమకు అనుకూలం గా మలుచుకుంటున్నాయి. ఇదంతా ఎల్లకాలం సాగదనేది సత్యం. జనం క్రమంగా కళ్లు తెరుస్తున్నారన్నదీ సత్యమే. బూర్జువా వర్గం పైచేయి సాధించిన ప్రతిచోటా మొత్తం పితృస్వామిక, ఫ్యూడల్ సంబంధాలన్నిటినీ ఖతం చేసింది. మతోన్మాదాన్నీ రణోత్సాహాన్నీ.. అది తన సొంత లాభనష్టాల బేరీజు అనే అతి చల్లటి నీటి గుంట లో ముంచేసింది. అంటుంది ప్రణాళిక. అప్పటికి బూర్జువా వర్గం పుట్టి వందేండ్లయింది. ఆ తర్వాత కొద్దికాలానికే అది ఆ నీటి గుంట నుంచి యుద్ధోన్మాదాన్ని బయటకు తీసి వాడుకొంది. ఇప్పుడిక్కడ మోదీ పాలనలో నయా ఉదారవాదం ఒకపక్క వికాసం, ప్రగతి, ప్రజాస్వామ్యం వగైరా కబుర్లు చెబుతున్నది. మరోపక్క మతోన్మాదాన్నీ, యుద్ధోన్మాదాన్నీ రెచ్చగొట్టి అంతులేని అబద్ధాలతో రాజ్యమేలుతున్నది. ప్రజాస్వామ్య వామపక్ష ఉద్యమాలపైనా దళిత, మైనారిటీ ప్రజలపైనా ఫాసిస్టు తరహా పాశవికత్వాన్ని ప్రయోగిస్తున్నది. భారతదేశంతో సహా ప్రపంచవ్యాప్తంగా నయా ఉదారవాదానికి వ్యతిరేకంగా జనం మేల్కొంటున్నారు, పోరాడుతున్నారు. మత వివక్షకు వ్యతిరేకంగా దేశంలో విద్యార్థులూ యువజనులూ ప్రతిఘటిస్తున్నారు. రైతులు, కార్మికులు, నిరుద్యోగులు తమ జీవనపరిస్థితుల ను మెరుగుపర్చుకోవడం కోసం రోడ్లపైకి వస్తు న్నారు. స్వేచ్ఛ కోసం, మానవహక్కుల కోసం, శాంతి కోసం సామాజిక న్యాయం కోసం బుద్ధి జీవులు కూడా కదులుతున్నారు. విడివిడి అంశాలపై జరుగుతున్న ఈ ఉద్యమాలన్నీ కలిసి పెరిగి పెద్దవై మొత్తంగా నయా ఉదారవాదాన్ని ఊడ్చిపారేసే ఒక మహాపోరుగా మారాలన్నదే ఆశ. మార్క్సిజం అంటే గతానుభవాల సారం. దాన్ని గ్రహించగలిగితే ప్రస్తుత సమస్యలను ఎదుర్కోడానికి కావలసిన శిక్షణ మనకు లభిస్తుంది. ఆ పునాదితో కొత్తగా వచ్చిపడే సమస్యల మూలాలను గ్రహించవచ్చు. ఆ సమస్యలను సృజనాత్మకంగా ఎదుర్కోవచ్చు.మోదీ అండ్ కో ఇవ్వాళ ప్రగతివాదంపై చేస్తు న్న దాడులకు జవాబుగా ప్రగతిశీల సాహిత్యాన్ని ఒక ఉద్యమంగా ప్రజల్లోకి తీసుకుపోవాలనుకుం టున్నాం. తొలి ప్రయత్నంగా కమ్యూనిస్టు ప్రణాళికనూ దానితో పాటు ఏంగెల్స్ రాసిన కమ్యూనిజం సూత్రాలనూ కలిపి లక్ష ప్రతులు ముద్రిస్తున్నాం. వామపక్ష, ప్రజాతంత్ర ప్రచురణ సంస్థలమైన మేం వామపక్ష ఉద్యమాల సహకారంతో ఈ పనికి పూనుకొన్నామని చెప్పడానికి సంతోషిస్తున్నాం.

## స్పందన వినతుల సత్వర పరిష్కారానికి చర్యలు

### జిల్లా కలెక్టర్ జె.నివాస్



శ్రీకాకుళం: స్పందన వినతుల సత్వర పరిష్కారానికి చర్యలు చేపట్టనున్నట్లు జిల్లా కలెక్టర్ జె.నివాస్ తెలిపారు. సోమవారం స్పందన కార్యక్రమం జిల్లా కలెక్టర్ అధ్వర్యంలో జరిగింది. జిల్లా నలు మూలల నుండి ప్రజలు స్పందన కార్యక్రమానికి విచ్చేసి, తమ వినతులను పరిష్కరించ వలసినదిగా కోరారు. ముందుగా కాశీబుగ్గ నుండి డబ్బీరు రమేష్ కుమార్, తన కుమారుడు సాయిగణేష్ ఇంటర్మీడియట్ చదువుతున్నాడని, అమ్మఒడి పథకాన్ని వర్తింప చేయాలని కోరారు. వజ్రపు కొత్తూరు మండలం డోకుల పాడు నుండి వడ్డి లక్ష్మయ్య, తనకు 8 ఎకరాల భూమి వున్నదని, సదరు భూమికి అడంగల్ కాపీ మంజూరు చేయాలని కోరారు. జలుమూరు మండలం నుండి భేరి ఉషారాణి, తనకు ఇంటి స్థలం మంజూరు చేయాలని కోరారు. గార మండలం శ్రీకూర్మం నుండి సాధు జోగారావు, సర్వే నెం. 604-2 లో గల తన స్వంత స్థలంలో ఇల్లు నిర్మించుకోవడానికి గాను పొజెషన్ సర్టిఫికేటు ఇప్పించవలసినదిగా కోరారు. సంతబొమ్మాళి మండలం నౌపడ గ్రామం నుండి కర్రి షణ్ముఖరావు, తన అన్న తన భూమిని ఆక్రమించుకుంటున్నందున తనకు న్యాయం చేయాలని కోరారు. సింగుపురం నుండి ఉప్పినివలస అసిరమ్మ, తనకు తన తండ్రి నుండి సంక్రమించిన భూమికి పట్టాదార్ పాసు పుస్తకం మంజూరు చేయాలని కోరారు. ఆమదాల వలస మండలం కొరపాం నుండి శిమ్మ రాజులు తనకు మంజూరైన రైతు భరోసా సొమ్మును వేరే వ్యక్తి బ్యాంక్ అక్కౌంట్ లో జమ కాబడినందున తనకు రైతు భరోసా అందించాలని కోరారు. గార మండలం శ్రీకూర్మం నుండి వడ్డి రమణ మూర్తి తన ఆధార్ కార్డులో పుట్టిన తేదీ తప్పుగా నమోదు కాబడినందున సరి చేయవలసినదిగా కోరారు. శ్రీకాకుళం నుండి లాలిశెట్టి కృష్ణ మూర్తి, లావేరు మండలం కొత్త కుంకాం నుండి దేవి రెడ్డి రమణమ్మ, తమకు కాపు నేస్తం పథకాన్ని వర్తింప చేయాలని వినతిని సమర్పించారు. తాము ఉమ్మడి కుటుంబంలో నివసిస్తున్నామని, 2018-19 లో పి.ఎం.ఎ.వై. వై.ఎస్.ఆర్ (యు) పథకం క్రింద ఇళ్ళు మంజూరు అయ్యాయని, తమకు వారసత్వంగా వచ్చిన జిరాయితీ భూమిలో సర్వే నెం.16-4 లోని 32 సెంట్ల స్థలంలో పునాదులు కట్టడం జరిగిందని తెలిపారు. జియోట్యాగింగ్ చేయించి బిల్లులు మంజూరు చేయాలని లావేరు మండలం బుడతవలస గ్రామం నుండి రౌతు రవి, వసంత, సరస్వతి, అప్పయ్యమ్మ కోరారు. సంబంధిత శాఖాధికారుల ద్వారా సత్వరమే సమస్యలు పరిష్కరించనున్నట్లు కలెక్టర్ తెలిపారు.

ఈ కార్యక్రమానికి సంయుక్త కలెక్టర్ కె.శ్రీనివాసులు, సహాయ కలెక్టర్ ఎ.భార్గవ తేజ, సంయుక్త కలెక్టర్-2 ఆర్.గున్నయ్య, జిల్లా రెవిన్యూ అధికారి బి.దయానిధి, హౌసింగ్ పి.డి. టి.వేణు గోపాల్, జిల్లా గ్రామీణ అభివృద్ధి సంస్థ పథక సంచాలకులు ఎ.కళ్యాణ చక్రవర్తి, జిల్లా నీటి యాజమాన్య సంస్థ పథక సంచాలకులు హెచ్.కూర్మారావు, జిల్లా విద్యాశాఖాధికారి ఎం.చంద్రకళ, జిల్లా వైద్య, ఆరోగ్య శాఖాధికారి ఎం.చెంచయ్య, తదితర అధికారులు హాజరైనారు.

## క్యాన్సర్ పై ఉచిత వైద్య శిబిరం

- శ్రీ మతి శ్రీ పర్వత.జానకి రాజబాబు ఆద్వర్యంలో క్యాన్సర్ పై అవగాహన సదస్సు
- క్యాన్సర్ ను మొదటి దశలో గుర్తిస్తే జయించ వచ్చు - డా.మల్లిబాబు



అన్నవరం : తూ.గో.జిల్లా శంఖవరం మండల కేంద్రమైన శంఖవరంలో సత్యదేవా లయన్స్ క్లబ్ జోనల్ ఛైర్మన్ శ్రీమతి శ్రీ పర్వత.జానకిరాజుబాబు ఆధ్వర్యంలో క్యాన్సర్ పై అవగాహన సదస్సు,ఉచిత వైద్య శిబిరం ను ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా క్యాన్సర్ వైద్య నిపుణులు డా.మల్లిబాబు మాట్లాడుతూ క్యాన్సర్ ను ముందుగా గుర్తించి మొదటి దశలోనే వైద్యం చేయించుకున్నట్లుయితే క్యాన్సర్ ను జయించవచ్చునని అన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిలుగా లయన్స్ క్లబ్ గవర్నర్ ఆలపాటి.సుబ్బారావు పర్వత రాజుబాబు,లయన్స్ క్లబ్ ద్వితీయ గవర్నర్ రామలింగేశ్వర రావు,క్యాన్సర్ వైద్య నిపుణులు డాక్టర్.మల్లిబాబు హాజర య్యారు.ఈ సందర్భంగా పర్వత రాజుబాబు మాట్లాడుతూ గ్రామీణ ప్రాంత ప్రజలకు క్యాన్సర్ వ్యాధి పై అవగాహన కల్పించేందుకు ఇటువంటి అవగాహన సదస్సులు ఉపయోగపడతాయని అన్నవరం లయన్స్ క్లబ్ ద్వారా ఇటువంటి సేవ కార్యక్రమాలు మరెన్నో చేయాలని కోరారు.సత్యదేవా లయన్స్ క్లబ్ జోనల్ చైర్మెన్ శ్రీమతి పర్వత.జానకిదేవి మాట్లాడుతూ యువరాజ్ సింగ్,సోనియా గాంధీ వంటి వారే క్యాన్సర్ వ్యాధికి గురై నేడు క్యాన్సర్ ను జయించి మనోధైర్యంతో క్యాన్సర్ జయించ వచ్చునని నిరూపించారని అన్నారు.నేటి సమాజంలో మనం తీసుకునే ఆహార పదార్థాలు కల్తీకి గురికావడంతో క్యాన్సర్ వంటి వ్యాధులు రావటం జరుగుతుందని నాణ్యమైన ఆహార పదార్థాలు తీసుకోవాలని సూచించారు. వైజాగ్ లో లయన్స్ క్లబ్ ద్వారా క్యాన్సర్ వ్యాధులకు తక్కువ ఖర్చుతో వైద్య సేవలు అందజేయడం జరుగుతుందని ఎవరికి ఎటువంటి సమస్య వచ్చిన సేవ చేయడానికి మా క్లబ్ ముందు ఉంటుందన్నారు.

ఈ కార్యక్రమంలో అన్నవరం లయన్స్ క్లబ్ ప్రెసిడెంట్ యడ్ల వర్రపసాద్,లయన్స్ సభ్యులు డాక్టర్.రమేష్,శాంత కుమారి, సుర్ల.శ్రీనివాస్, రేలంగి.సూరిబాబు, మొగలి. శ్రీను,ఎ.వెంకటజ్వాల లక్ష్మీ,రెడ్డి.సూర్య నారాయణమ్మ, సంధ్యరాణి తదితరులు పాల్గొన్నారు.

## డయల్ యువర్ కమిషనర్‌కు 20 ఫిర్యాదులు

విశాఖపట్నం : జి.వి.యం.సి ప్రధాన కార్యాలయంలో సోమవారం నిర్వహించిన డయల్ యువర్ కమిషనర్ (నెంబరు 1800-4250-0009) కార్యక్రమానికి 20 ఫిర్యాదులు అందాయి. జివియంసి కమిషనర్ డా.జి.సృజన డయల్ యువర్ కమిషనర్ కార్యక్రమానికి హాజరై పలువురి నుండి వచ్చిన ఫోన్ కాల్స్‌కు సమాధానం చెప్పారు. ఇందులో ఒకటవ జోన్‌కు సంబంధించి నాలుగు, రెండవ జోన్‌కు సంబంధించి మూడు, మూడవ జోన్‌కు సంబంధించి రెండు, నాలుగవ జోన్‌కు సంబంధించి రెండు, ఐదవ జోన్‌కు సంబంధించి ఐదు, ఆరవ జోన్‌కు సంబంధించి రెండు, అనకాపల్లి జోన్‌కు సంబంధించి రెండు ఫిర్యాదులు అందాయి. సంబంధిత అధికారులు ఫిర్యాదులను స్వయంగా పరిశీలించి మూడురోజులులోగా నివేదిక సమర్పించాలని కోరారు.

## విద్యార్థుల సేవాసంకల్పం గొప్పది



అచ్యుతాపురం : విద్యార్థులకు సేవచేయాలనే సంకల్పం రావడం చాలా గొప్ప విషయమని ఇంటిగ్రేటెడ్ వికలాంగుల ఆశ్రమ పాఠశాల వ్యవస్థాపకులు పి ఎస్ టి పట్నాయిక్ అన్నారు . సోమవారం స్థానిక ఇంటిగ్రేటెడ్ వికలాంగుల ఆశ్రమ పాఠశాల విద్యార్థులకు అనకాపల్లి భాష్యం స్కూల్ 150 మంది విద్యార్థులు తమవంతు సాయంగా బియ్యం , పప్పుదినుసులు తో పాటు రూ . 2200 లు అందజేశారు . ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భాష్యం స్కూల్ విద్యార్థులు మంచి ఆలోచనలతో సేవా కార్యక్రమాలు చేయడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో భాష్యం స్కూల్ ఉపాధ్యాయిని అనసా , ఆశ్రమ పాఠశాల సిబ్బంది, విద్యార్థులు తదితరులు ఉన్నారు.

## పంచాంగం

మాసం : మాఘు; తిథి : దశమి సా.5.54; జ్యేష్ట ఉ.8.52; సా.వ.4.49ల 6.24 | మంగళవారం 18 -02 -2020

a **మేషం** : ఇతరులకు వాహనం ఇవ్వడంవల్ల ఇబ్బందులను ఎదుర్కుంటారు. వృత్తి, వ్యాపారాలలో ఆటంకాలు తొలగిపోతాయి. వస్త్ర, బంగారం, వెండి ఫ్యాన్సీ వ్యాపారాల్లో పోటీతత్వం అధికంగా ఉంటుంది. ఉద్యోగరీత్యా దూర ప్రయాణాలు చేయవలసివస్తుంది. కోర్టు వ్యవహారాల్లో ప్లీడరు ఒత్తిడి, చికాకులను ఎదుర్కొంటారు. గృహ నిర్మాణానికి సంబంధించిన ప్లానుకు ఆమోదం లభిస్తుంది.

b **వృషభం** : ఉద్యోగస్తులు, రాజకీయనాయకులు సభలు, సమావేశాలలో హుందాగా వ్యవహరించి అందరినీ ఆకట్టుకుంటారు. కానివేళలో ఇతరుల రాక ఇబ్బంది కలిగిస్తుంది. డాక్టర్లు శస్త్రచికిత్సలు విజయవంతంగా పూర్తిచేస్తారు. ప్రముఖులతో పరిచయాలు వ్యాపకాలు అధికమవుతాయి. మిత్రులతో కలిసి షాపింగ్ చేస్తారు.

c **మిథునం** : ఉపాధ్యాయులకు విద్యార్థుల వల్ల సమస్యలు తలెత్తే ఆస్కారం ఉంది జాగ్రత్త వహించండి. స్త్రీలకు అయిన వారి రాక సంతోషం కలిగిస్తుంది. సిమెంటు, కలప, ఐరన్, ఇటుక, ఇసుక వ్యాపారులకు కలిసిరాగలదు. బ్యాంకు రుణాలు తీర్చడంతో పాటు కొంత రుణం తీసుకుంటారు. బంధువుల మధ్య సయోధ్య లోపిస్తుంది

d **కర్కాటకం** : ఆర్థిక లావాదేవీలు, కుటుంబ సమస్యలు సమర్థంగా పరిష్కరిస్తారు. ఉద్యోగస్తులకు అధికారుల తీరు నిరుత్సాహం కలిగిస్తుంది. ఒక అవసరానికి ఉంచిన ధనం మరో ఖర్చుకు వినియోగించవలసి వస్తుంది. స్త్రీలు తేలికగా మోస పోయే ఆస్కారం కలదు. కాంట్రాక్టర్లకు, బిల్డర్లకు ఒత్తిడి, పనివారలతో చికాకులు తప్పవు..

e **సింహం** : స్త్రీలతో సంభాషించేటపుడు సంయమనం పాటించండి. ప్రయా ణాల్లో అధిక శ్రమ ఎదుర్కొనక తప్పదు. ప్లీడర్లకు, ప్లీడర్ గుమస్తాలకు వృత్తిపరమైన చికాకులు తప్పవు.

f **కన్య** : స్త్రీలతో సంభాషించేటపుడు సంయమనం పాటించండి. ప్రయాణాల్లో అధిక శ్రమ ఎదుర్కొనక తప్పదు. ప్లీడర్లకు, ప్లీడర్ గుమస్తాలకు వృత్తిపరమైన చికాకులు తప్పవు. పోస్టల్, ఎల్.ఐ.సి, ఏజెంట్లకు పురోభివృద్ధి. వ్యవసాయ, తోటల రంగాల వారికి నూతన ఆలోచనలు స్ఫురిస్తాయి. ఖర్చులు అధికమవుతాయి.

g **తుల** : స్త్రీలతో కలహములు, అన్ని కార్యముల యందు విఘ్నవులు ఎదుర్కొంటారు. కొత్త పనులు చేపట్టకుండా ప్రస్తుతం చేస్తున్న వాటి పైనే శ్రద్ధ వహించండి. పత్రికా సిబ్బందికి వార్తల ప్రచురణలో పునరాలోచన మంచిది. ఏ వ్యక్తితీ అతి చనువు ఇవ్వటం మంచిది కాదు. రుణాలు, పెట్టుబడుల కోసం ప్రయత్నిస్తారు.

h **వృశ్చికం** : కుటుంబ అవసరాలకు, మీ సంతానం కోసం ఫీజులు, బిల్లులవు చెల్లిస్తారు. వృత్తుల్లో వారికి గుర్తింపు లభిస్తుంది. ముక్కుసూటిగా పోయే మీ తీరు ఇబ్బందులకు దారితీస్తుంది. ప్రింటింగ్, స్టేషనరీ రంగంలోని వారికి పనివారలతో చికాకులను ఎదుర్కుంటారు.

i **ధనుస్సు** : ప్రింటింగ్ రంగాల వారికి బకాయిల వసూళ్ళలో శ్రమాధిక్యత, ప్రయాసలు తప్పవు. బంధువులకు పెద్దమొత్తంలో ధనసహాయం చేయునపుడు పునరాలోచన అవసరం. దైవ కార్యక్రమాల్లో పాల్గొంటారు.

j **మకరం** : ఉపాధ్యాయులకు నూతన వాతావరణం, పరిస్థితులు ఆందోళన కలిగిస్తాయి. సంఘంలో పలుకుబడి గల వ్యక్తుల సహకారంతో మీ పనులు సానుకూలమవుతాయి. ఒంటెత్తు పోకడ మంచిది కాదని గమనించండి.యాదృచ్ఛికంగా ఒక పుణ్యక్షేత్రం సందర్శిస్తారు.

k **కుంభం** : స్త్రీలు చీటికి, మాటికి అసహనం, చికాకులు అధికమవుతాయి. అయిన వారిని, ఆప్తులనువిందు భోజనానికి ఆహ్వానిస్తారు. ఆకస్మిక ప్రయాణాలు వాయిదాపడతాయి. బ్యాంకులు, ఆర్థిక సంస్థలతో పనులు పూర్తవుతాయి. స్థిరాస్తుల కొనుగోలు యత్నాలు అను కూలిస్తాయి. మీ ఏమరుపాటుతనం, హడావుడి వల్ల వస్తువులు చేజార్చు కుంటారు. వ్యాపారాల్లో కొత్త కొత్త పథకాలతో కొనుగోలు దారు లను ఆకట్టు కుంటారు.

L **మీనం** : ప్రతి చిన్న విషయానికి ఇతరులపై ఆధారపడటం మంచిది కాదు. ప్రైవేటు సంస్థలలోని వారికి యాజమాన్యంతో ఏకీభావం లోపిస్తుంది. భార్య, భర్తల మధ్య మనస్పర్థలు సమసిపోతాయి. వైద్యరంగాల్లోనివారికి శస్త్రచికిత్సల సమయంలో ఏకాగ్రత అవసరం. ఇసుక, భవన నిర్మాణ కాంట్రాక్టర్లకు ఆటుపోట్లు తప్పవు.

# లక్ష్మీదేవి స్వరూపమైన గోదాదేవి వృత్తాంతం!!



## సంకీర్తన

లక్ష్మీ స్వరూపమైన గోదాదేవి శ్రీరంగంలో క్రీ.శ 776లో జన్మించినట్లు పురాణాలు చెపుతున్నాయి. ద్రవిడ భాషల్లో గోదాదేవికి కోదై, చూడిక్కొడుత్త నాచ్చియార్, ఆండాళ్, అనే నామాంతరములు గలవు. తెలుగు సాహిత్యంలో సాహితీ సమరాంగణ సార్వభౌముడిగా ప్రఖ్యాతి వహించిన విజయనగర చక్రవర్తి శ్రీ కృష్ణదేవరాయలు రచించిన తెలుగు ప్రబంధం ఆముక్తమాల్యద గోదాదేవీ వైశిష్ట్యమునకు ప్రతీక. ఈ ప్రబంధానికి విష్ణుచిత్తీయం అనే మరోపేరున్న సంగతి తెలిసిందే.

ఇక గోదాదేవి జన్మ వృత్తాంత్తాన్ని ఓ సారి పరిశీలిస్తే.. శ్రీరంగంలో ఆషాఢ శుద్ధ చతుర్దశిన, పుబ్బ నక్షత్రంలో గోదాదేవి జన్మించింది. గోదాదేవి, శ్రీ విష్ణుచిత్తులకు పూలతోటలో లభించిన కుమార్తె. ఈమెను విష్ణుచిత్తుల దంపతులు చాలా అల్లారుముద్దుగా పెంచుకున్నారు. యుక్త వయస్సులో వచ్చిన తర్వాత లక్ష్మీస్వరూపమైన గోదాదేవి, తన శ్రీవారు అయిన రంగనాథుడినే తన పతిగా పొందాలనుకుంటుంది.

వైష్ణవుడైన విష్ణుచిత్తుడు రంగనాథ స్వామిని ప్రతినిత్యం భక్తిశ్రద్ధలతో కొలిచేవాడు. ఇందులో భాగంగా... ప్రతిరోజూ స్వామివారికి పూలమాలలను సుందరంగా అల్లుకుని అలంకరణకు తీసుకుని వెళ్లేవాడు. అయితే వాటిని గోదాదేవి ముందే ధరించి తర్వాత స్వామివారికి పంపిస్తుంది.

ఈ రహస్యం తెలుసుకున్న విష్ణుచిత్తుడు దుఃఖించి రంగనాథుడికి మాలాధారణ గావించరు. దీంతో స్వామివారి మొహం చిన్నబోతుంది, దీనికంతటికీ తన కుమార్తె తప్పిదమే కారణమని విష్ణుచిత్తుడు బాధపడుతుంటే.. రంగనాథుడు విష్ణుచిత్తునితో ఇక ప్రతిరోజూ తనకు గోదాదేవి ధరించిన మాలాధారనే కావాలని ఆదేశిస్తారు. రంగన్న ఆదేశం మేరకే విష్ణుచిత్తుడు నడుచుకుంటాడు. గంతలో శ్రీరంగనాథుడే తనకు భర్తగా రావాలని కోరుకుంటూ గోదాదేవి... తన తోటి బాలికలతో కలిసి తిరుప్పావై (తిరుప్పావు) వ్రతాచరణ చేస్తారు. ఈ వ్రతమహిమతో... లక్ష్మీ స్వరూపమైన గోదాదేవి శ్రీరంగనాథుడి సతీమణి అవుతుంది. రంగనాథుడి ఆజ్ఞమేరకే గోదాదేవికి, రంగనాథస్వామికి విష్ణుచిత్తుడు దేవేరులకు భూలోకంలో వైభవంగా వివాహం జరిపించాడని పురాణాలు పేర్కొంటున్నాయి. వివాహానంతరం గోదాదేవి ఆ చిద్విలాసునిలో లీనమవుతుంది. అదిచూసి విష్ణుచిత్తుడు దుఃఖితుడైతే మలయప్ప స్వామి జ్ఞానోపదేశం చేస్తాడు. దీంతో విష్ణుచిత్తుడు గోదాదేవి లక్ష్మీస్వరూపి అని, తన కుమార్తె అన్న మాయ నుంచి బయటపడతాడు. ఇకపోతే... గోదాదేవి వ్రతాచరణ సమయంలో రచించిన తిరుప్పావై చాలా ప్రసిద్ధి చెందింది.

దీనిని ధనుర్మాసంలో ప్రతిరోజూ రోజుకొక్కటి చొప్పున ఓ పాశురం వైష్ణవ ఆలయాల్లో పఠించడం చేస్తారు. అందుచేత యువతులు ధనుర్మాసంలో 30 రోజుల పాటు గోదాదేవి వ్రతాచరణ చేస్తే తను మెచ్చిన, సుగుణుడైన భర్త లభిస్తాడని పురాణాలు చెబుతున్నాయి.

**DISTANCE EDUCATION**
A.U. డిస్టెన్స్ ఎడ్యుకేషన్‌లో B.A, B.Com. అడ్మిషన్లు జరుగుచున్నవి మరియు డిగ్రీ రెగ్యులర్‌లో చదివి Discontinued లేదా Fail అయిన సబ్జెక్టులను నవంబర్‌లో పూర్తి చేసుకోవచ్చు.
అడ్మిషన్లు చివరి తేది : 24-02-20
90145 48285
78423 53237

**నటీనటులు కావలెను**
ఫిబ్రవరిలో షూటింగ్ జరిగే టెలిఫిల్మ్ & షార్ట్ ఫిల్మ్‌లో నటించేందుకు నూతన నటీనటులు కావలెను. ఆసక్తిగల వారు ఫోటోలతో సంప్రదించగలరు.
72889 19468

**CHANGE OF NAME**
I, GUNURU JYOTSNA (Old Name) W/O KOLACHALAM SUDHEER DANIEL, Residing at FLAT NO. 402, SV RESIDENCY, VIDYUTH NAGAR, ANANTAPUR, AP changing my name from GUNURU JYOTSNA (OLD Name) to KOLACHALAM JYOTSNA DANIEL (New Name) W/O KOLACHALAM SUDHEER DANIEL henceforth I am being called as KOLACHALAM JYOTSNA DANIEL (New Name) for all purposes.

# స్పందనకు 26 అర్జీలు

నర్సీపట్నం : ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక స్పందనలో భాగంగా సోమవారం 26 అర్జీలు వచ్చాయి. ఆర్డీవో కార్యాలయ ఇన్‌చార్జి అడ్మినిస్ట్రేటివ్ అధికారి సూర్యనారాయణ ప్రజల నుండి వినతులను స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్పందనలో వచ్చిన ప్రతి అర్జీని పరిశీలించి సంబంధిత శాఖల అధికారులకే నిర్ణీత గడువులోగా పరిష్కారం చేపట్టడం జరుగుతుందన్నారు. స్పందనలో అధిక సంఖ్యలో ఇళ్ల స్థలాలు కొరకు తమ వినతులను సమర్పించారు. రావికమతం మండలం కొత్తకోటకు చెందిన అంబేద్కర్ యువజన సంఘం లబ్ధిదారులు తాము కోళ్ల ఫారాలను నిర్వహించకుంటూ ఉన్నామని, అవి శిథిలావస్థకు చేరుకున్నాయనీ, వాటిని నేలమట్టం చేసి ఆ భూమికి పట్టాదారు పాసు పుస్తకాలు ఇవ్వాలని కోరారు. నర్సీపట్నం అయ్యన్నకాలనీకి చెందిన 66 మంది లబ్ధిదారులు తాము నిరుపేదల మని ఎక్కడ ఇళ్లు లేవని, రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన వైయస్సార్ గృహ నిర్మాణ పథకం లో తమకు ఇళ్ల స్థలాలు ఇవ్వాలని కోరారు. నర్సీపట్నం నియోజకవర్గ పరిధిలో ఇటీవల జరిపిన సర్వేలో సుమారు 2,400 మంది వివిధ రకాల పింఛన్ తీసుకుంటున్న లబ్ధిదారులకు పింఛన్లను తొలగించారని, నిరుపేదలైన అర్హులందరికీ పింఛన్లను పునరుద్ధరించాలని కోరారు. నాతవరం మండలం గాంధీనగర్‌కు చెందిన కొల్లి సత్యనారాయణ సర్వే నంబర్ 31/4లో ఐదు సెంట్ల ఇంటి స్థలం ఉందని, దానిని వేరే వారు ఆక్రమించుకున్నారని తగు న్యాయం చేసి ఇంటి పట్టాఇప్పించవలసిందిగా కోరారు. నాతవరం మండలం సరుగుడుకు చెందిన రాళ్ల గడ్డ వెంకటస్వామి సర్వే నంబర్ 172-3లో 1.93 సెంట్ల భూమి ఉందని, దానిని ఆన్‌లైన్ చేసి పట్టాదారు పాసు పుస్తకం ఇవ్వాలని కోరారు. గొలుగొండ మండలం పుత్తడి గైరంపేటలో నీటి సదుపాయం లేక చాలా ఇబ్బందులకు గురి అవుతున్నారనీ, వేసవిని దృష్టిలో పెట్టుకొని తాగునీటి సౌకర్యం కల్పించాల్సిందిగా ఆ ప్రాంతవాసులు తమ వినతులను అందజేశారు. మాకవరపాలెం మండలం కొండలఅగ్రహారంకు చెందిన గూడూరు మాతాజీ సర్వే నంబరు 114 /6 లో 1.39 సెంట్ల మెట్టు భూమి ఉందని, ఈ పట్టాదార్ పాస్ పుస్తకం, టైటిల్ డీడ్ ఉన్నాయని, మ్యుటేషన్ కొరకు దరఖాస్తు చేయగా వెబ్‌ల్యాండ్‌లో సంబంధిత తహశీల్దార్ సంతకం లేదని తిరస్కరించారని, తగు చర్యలు తీసుకొని తగు న్యాయం చేయాల్సిందిగా కోరారు.

ఈ స్పందనలో డివిజనల్ పంచాయతీ అధికారి శిరీషారాణి, సిడిపిఒ జి.వి.రమణి, గృహ నిర్మాణ శాఖ అధికారులు హాజరయ్యారు.


స్పందనలో ఫిర్యాదులు స్వీకరిస్తున్న ఏఒ సూర్యనారాయణ

# రక్తదాన శిబిరానికి అనూహ్య స్పందన



సబ్బవరం: మండల కేంద్రంలోని రక్తదాన శిబిరానికి అనూహ్య స్పందన లభించింది. మండల కేంద్రంలోని జోడుగుళ్ళు జోడు గుళ్ళు ప్రాంతంలో ఉన్న శ్రీ బంగారమ్మ తల్లి భక్త బృందం, జనరేషన్ యువ ఆధ్వర్యంలో స్థానిక ప్రభుత్వ పాఠశాలలో ఆదివారం జరిగిన రక్తదాన శిబిరానికి 108 మంది స్వచ్ఛందంగా పాల్గొని రక్తదానం చేశారు. ఈ కార్యక్రమంలో ప్రతిభ కరస్పాండెంట్ ఆదిరెడ్డి రమణ, సింగంపల్లి వెంకట్రావు, ఎర్రి నాయుడు, అనిల్, పద్మ, త్రినాధ్, సీతారాం, ప్రభుత్వ పాఠశాల ఎం సి సీ విద్యార్థులు బినరేష్ ,రాకేశ్ రెడ్డి రాజశేఖర్ ,డాక్టర్ అశోక్ కుమార్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# స్పందనకు 755 దరఖాస్తులు



విశాఖపట్నం : సోమవారం కలెక్టర్ కార్యాలయంలో నిర్వహిం చిన స్పందన కార్యక్రమానికి 755 దరఖాస్తులు వచ్చాయి. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ప్రజల నుండి జిల్లా కలెక్టర్ వి.వినయ్‌చంద్ అర్జీలను స్వీకరిం చారు. జాయింట్ కలెక్టర్లు ఎల్. శివ శంకర్, ఎం. వేణు గోపాలరెడ్డి, డిఆర్‌వో ఎం.శ్రీదేవి, ఆర్డిఓ పెంచల కిషోర్, డిఆర్డిఏ పిడి వి. విశ్వేశ్వర రావు, స్త్రీ శిశు సంక్షేమ శాఖ పీడీ సీతా మహాలక్ష్మి ప్రజల నుండి అర్జీలను స్వీకరించారు.

# పెద్దాపురం మున్సిపల్ ఛైర్మన్ ఎవరు?




పెద్దాపురం : త్వరలో రానున్న స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో పెద్దాపురం మున్సిపాలిటీ ఛైర్మన్ పదవి ఎవరిని వరించనున్నదనే ఉత్కం ఠం పట్టణంలో తీవ్ర చర్చనీయాంశంగా మారినది. వైసీపీ ప్రభుత్వ పాలన ప్రారంభం అయిన తరువాత ప్రప్రథమంగా జరుగు తున్న ఎన్నికలు కావడంతో పోటీలో ఉన్న వైసీపీ, తెలుగు దేశం, జనసేన, బీజేపీ పార్టీలకు ఈ ఎన్నిక ప్రతిష్టాత్మకంగా మారినదని చెప్పవచ్చు. ముఖ్యంగా వైసీపీకి పెద్దాపురం మున్సిపల్ ఛైర్మన్ పదవి ఒక సవాలుగా మారినదని అంటున్నారు. శతవర్గాల చరిత్ర, 16మంది శాసన సభ్యులు ఎన్నికైన పెద్దాపురం మున్సిపాలిటీ పరిధిలో 29వార్డులు, 40,475 ఓటర్లు కలరు. వీరిలో 369 మంది ఎస్టీ ఓటర్లు, 3162మంది ఎస్సీ ఓటర్లు, 25,480మంది బీసీ ఓటర్లు, 11,464 ఇతరులు ఓటర్లుగా నమోదైనారు. వీరిలో పురుషులు 19,514 మంది కాగా, మహిళలు 20,957, ఇతరులు 04గా నమోదు కాబడినారు.

2014లో ఛైర్మన్ పదవి టీడీపీ గెలిచినప్పటికి, 2019 సాధారణ ఎన్నికలలో వైసీపీకి 151మంది శాసనసభ్యులు గెలిచినప్పటికి, పెద్దాపురంలో మాత్రం తెలుగుదేశం అభ్యర్థి, మాజీ హోంమంత్రి చినరాజప్ప, శాసనసభ్యుడుగా తెలుగుదేశం నుండి గెలుపొందడం వైసీపీకి మింగుడు పడని అంశం. ఈ నేపథ్యంలో త్వరలో రానున్న మున్సిపల్ ఎన్నికలలో పెద్దాపురం మున్సిపల్ ఛైర్మన్ పదవి ఎవరికి దక్కనున్నది? అన్న చర్చ అన్ని రాజకీయవర్గాలలో, ప్రజలలో తీవ్ర ఆసక్తిని కనబరుచుచున్నదని పట్టణ ప్రజలు అంటున్నారు.

# వైయస్ఆర్ బీమా పేదప్రజలు పాలిట ధీమా

## వైసీపీ నాయకులు చుక్కా, సిరపురపు



పరవాడ : మండల కేంద్రమైన పరవాడలో గల రొంగలి కారునాయుడు (42) (అంధ్రభూమి విలేకరి) గతకొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతూ అదివారము మృతిచెందారు. ఈయనకు దహనఖర్చులు నిమిత్తము ఐదువేలు రూపాయాలు వైయస్ అర్ బీమాను వైసిఎ నాయకులు చుక్క రామునాయుడు, సిరపురపు అప్పలనాయుడు చేతులుమీదగా నామిని విజయలక్ష్మికి అందజేశారు. అనంతరము చుక్కా, సిరపురపు మాట్లడుతూ వైయస్ అర్ భీమా పేదప్రజలుపాలిట దీమా అని ఈ సందర్భంగా తెలిపారు. మిగతా 1,95000 రూపాయలను నామానీ ఎకౌంట్ లో జమ చేస్తామనీ బీమామిత్ర హేసురత్నం తెలిపారు. ఈకార్యక్రమంలో వాలెంటర్ పైలదేవి, విఒఎ చుక్కలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## హీట్, సర్వీంగ్, బేకింగ్ కోసం బోరోసిల్ సర్వీంగ్ ఉపకరణాలు

హైదరాబాద్ : భారతదేశంలో ప్రముఖ బ్రాండ్ అయిన బోరోసిల్ ఇప్పుడు హీట్, సర్వీంగ్, బేకింగ్ కోసం ఉపయోగపడే సరికొత్త సర్వీంగ్ ఉపకరణాలను మార్కెట్లో ప్రవేశపెట్టింది. ఇవి చూడటానికి ఎంతో అందంగా ఉంటాయి. కేకులు, పుడ్డింగ్‌లు, కుకీలను నిల్వ చేయడానికి ఎంతో ఉపయోగపడుతాయి. ఓవల్ వేరియంట్లలో ఇవి లభిస్తాయి. సౌఫిల్స్, కేకులు, పాస్తా, కాల్చిన వంటకాలతో సహా రుచికరమైన ఏదైనా తీపి వంటకాన్ని తయారు చేయడానికి వీటిని ఉపయోగించవచ్చు. ఏవైనా పార్టీలు జరిగినప్పుడు లేదా రోజువారీ భోజనాల కోసం వీటిని వాడవచ్చు. ఏదైనా వంటకాన్ని మైక్రోవేవ్, ఓవెన్, ఫ్రిజ్, ఫ్రీజర్‌లో పెట్టడానికి కూడా ఉపయోగించవచ్చు. బోరోసిల్ అందించే సర్వీంగ్ డిషెష్ భారతదేశంలోని అన్ని ప్రముఖ హెామ్‌వేర్ స్టోర్లలో, ఆన్‌లైన్‌లో www.myborosil.com లో లభిస్తాయి. వీటి ధర రూ.1125 నుంచి లభిస్తాయి.

# స్పందనలో జోన్ 1 కు 12 వినతులు



మధురవాడ : మహా విశాఖ జోన్ వన్ జివిఎంసి కార్యాలయంలో సోమవారం స్పందన కార్యక్రమం సందర్భంగా 12 వినతులు అందాయని జోనల్ కమిషనర్ బొడ్డేపల్లి రాము తెలిపారు వాటిలో ఇంజనీరింగ్ కు మూడు, టౌన్ ప్లానింగ్ కు రొండు, ఎఎమ్ హెచ్ ఒ కు రొండు, వాటర్ సప్లై మూడు, రెవిన్యూ ఒకటి, యూసీడీ విభాగానికి ఒకటి చొప్పున వొచ్చాయన్నారు, సంబందిత విభాగాల అధికారులకు పంపించి చర్యలు తీసుకోనున్నట్లు జోనల్ కమీషనర్ తెలిపారు.

ఈ కార్యక్రమంలో ఎసిపి హరిదాసు, ఇఇ నరసింహారావు, డాక్టర్ జయరాం, వాటర్, ఎలక్ట్రికల్ విభాగాల ఎఇలు, తదితరులు పాల్గొన్నారు.

# బాల్ బ్యాట్మెంటన్ పోటీలు ప్రారంభం

## పోటీలను ప్రారంభించిన మాజీ శాసనసభ్యులు గండి బాబ్జి



పరవాడ : పరవాడ మండలము వాడ చీపురు పల్లి గ్రామంలో వెలిసిన కోర్కెలుతీర్చే కల్పవెల్లి శ్రీశ్రీశ్రీ రామచంద్రమ్మ తల్లి పండుగసందర్భంగా బాల్ బాట్మేంట్ పోటీలును నిర్వహించారు. ఈపోటీలు ప్రారంభానికి ముఖ్యఅతిథిగా మాజీ శాసన సభ్యులు గండి బాబ్జి హజరై అయన చేతులు మీదగాప్రారంభించారు. అనంతరము అయన మాట్లడుతూ క్రీడలు మానశిక ఉల్లాసంతోపాటు శరీర దృడత్వాన్ని పెంపోదించుకోవడానికి తోడ్పడుతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీఎంపిపి మాసవరపు అప్పల నాయుడు, అనకాపల్లి మార్కెట్ కమిటి మాజీ వైస్ ఛైర్మన్ కన్నూరు వెంకటరమణ, ఈశ్వరావు, గిరి తదితరులు పాల్గొన్నారు.

# నూకాంబికా అమ్మవారికి హుండీలు బహుకరణ



అనకాపల్లి : ఉత్తరాంధ్ర ఇలవేల్పు నూకాంబిక అమ్మవారికి కొల్లిమళ్ల నాగ అప్పలరాజు, నవీన్ ఆర్థిక సహాయంతో...

లక్షా 20వేల రూపాయల విలువ చేసే రెండు హుండీలను తెలుగుదేశం పార్టీ అర్బన్ జిల్లా ఉపాధ్యక్షులు మళ్ల సురేంద్ర ఆద్వర్యంలో ఆలయ పెద్దలకు అప్పగించారు. అనంతరం అమ్మవారిని దర్శించుకున్నారు.

వీరికి ఆలయ సిబ్బంది ప్రత్యేక పూజలు నిర్వహించారు.



సోమవారం ఆర్డీవో కార్యాలయంలో నిర్వహించిన స్పందన కార్యక్రమానికి 17 అర్జీలు వచ్చినట్లు ఆర్డీవో ఎస్.మల్లిబాబు తెలిపారు.వీటిలో ఆన్లైన్లో భూమి వివరాలు సరిచేయమని ఒకటి,రేషన్ కార్డులో తప్పుగా నమోదైన వివరాలను సవరించి పునరుద్ధరించమని ఒకటి,సొంత వార్డులోనే ఓటరు పేర్లను ఉంచమనిఒకటి,మా గ్రామంలోని లబ్ధిదారులకు మా గ్రామంలోనే ఇళ్ల స్థలాలు కేటాయించమని ఒకటి,ఇళ్ల స్థలాలు ఇప్పించమని 12 అర్జీలు,అంత్యోదయ అన్నయోజన కార్డు ఇప్పించమని ఒకటి అర్జీలు వచ్చినట్లు ఆర్డీవో తెలిపారు.

# అనంతలక్ష్మి అమ్మవారికి కాసులపేరు బహుకరణ

## - శ్రీ స్వామి,అమ్మవార్లకు కాసులపేరు, పట్టు వస్త్రాలు బహూకరించిన పిఠాపురం నియోజకవర్గం మాజీ ఎమ్మెల్యే వర్మ కుటుంబ సభ్యులు



అన్నవరం : తూ.గో.జిల్లా ప్రముఖ పుణ్యక్షేత్రము అన్నవరం శ్రీ వీరవేంకట సత్యనారాయణ స్వామివార్ని పిఠాపురం నియోజకవర్గం మాజీ ఎమ్మెల్యే వర్మ కుటుంబ సభ్యులు శ్రీ స్వామివార్ని దర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. వీరికి ఆలయ మర్యాదలతో ఆలయ అధికారులు ఘన స్వాగతం పలికారు. దర్శనం అనంతరం వేద పండితులు వేద ఆశీర్వాదములు అందజేశారు. అనంతరం వర్మ కుటుంబ సభ్యులు 36 గ్రాముల బంగారంతో తయారు చేయించిన కాసులపేరున శ్రీ స్వామివారి దేవేరి అనంతలక్ష్మి అమ్మవారికి అలంకరించేందుకు విరాళముగా దేవస్థానం ఈవో వి.త్రినాధరావుకు అందజేశారు. అదే విధంగా కాసులపేరుతో పాటుగా శ్రీ స్వామి,అమ్మవార్లకు రత్నగిరి క్షేత్రపాలకులైన శ్రీ సీతారాముల వార్కి పట్టు వస్త్రాలు సమర్పించారు.మొత్తం వీటి విలువ సుమారు రూ.2 లక్షలు ఉంటుందని దేవస్థానం అధికారులు తెలిపారు.ఈ సందర్భంగా దాతలు మాజీ ఎమ్మెల్యే వర్మ కుటుంబ సభ్యులను ఈవో త్రినాధరావు అభినందించారు.

# హాస్టల్‌లో మౌలిక సదుపాయాలకై కృషి చేయండి

**- డిహెచ్‌పిఎస్ ఆధ్వర్యంలో కమిషనర్‌కు వినతి - స్పందించిన కమిషనర్ కృష్ణవేణి**

నర్సీపట్నం : నర్సీపట్నం ఎస్సీ బాలికల హాస్టల్‌లో చెత్తను దూరంగా వేయాలని, పేరుకు పోయిన కాలువలోని వ్యర్థాలను తొలగించాలని మున్సిపల్ కమిషనర్ టి.కృష్ణవేణికి దళిత హక్కుల పోరాట సమితి ఆధ్వర్యంలో వినతిపత్రం అందజేయడం, విన్నవించడం జరిగింది. సోమవారం ఈ సమస్యను స్పందనలో తెలుసుకున్న మున్సిపల్ కమిషనర్ కృష్ణవేణి స్వయంగా పరిశీలించేందుకు నర్సీపట్నం పాల్‌ఘాట్ సెంటర్ లోని ఎస్సీ బాలికల వసతి గృహాన్ని సందర్శించారు. ఆమె తక్షణమే స్పందిస్తూ చెడ్డ కుండీని హాస్టల్‌కు దూరంగా పెట్టిస్తామని విద్యార్థినులకు హామీ ఇచ్చారు. మురికి కాలువలను ప్రతీ రోజు శుభ్రం చేసేలా చర్యలు తీసుకుంటామన్నారు. ఫాగింగ్ యంత్రాలు మరమ్మత్తులో ఉన్నందున, త్వరలోనే వాటిని మరమ్మత్తులు చేయించి హాస్టల్‌లో ఫాగింగ్ చేయిస్తామని చెప్పారు. కార్యక్రమంలో నాతవరం సిపిఐ కార్యదర్శి డి.అజయ్‌బాబు, నర్సీపట్నం మండలం డిహెచ్‌పిఎస్ కార్యదర్శి ఎం.అప్పలరాజు, హాస్టల్ విద్యార్థినులు పాల్గొన్నారు.



కమిషనర్‌కు వినతిపత్రం అందజేస్తున్న విద్యార్థినులు

# సింహాద్రినాథుని అన్న ప్రసాదానికి 1 లక్ష విరాళం



సింహాచలం : సింహగిరికొండపై వేంచేసియున్న సింహగిర వాసునికి విశాఖ లాసెన్స్ బే కాలనీ కి చెందిన పి లక్ష్మీ రాజ్యంఅనే స్వామి భక్తు రాలు 1లక్ష రూపాయలు విరాళం ను స్వామి అన్నప్రసాదం గాను సమర్పించారు ఈ చెక్ సోమవారం నాడు ఆయన కుటుంబ సభ్యులు సమేతంగా ఆలయ అధికారి దాసరి బంగారు నాయుడు కు అంద చేయగా అనంతరం ఆలయ అధికారులు వారికి స్వామి వారి దర్శనం కల్పించి తీర్థ ప్రసాదాలు అందజేశారు.

# మెప్మా మిషన్ డైరెక్టర్‌గా బాధ్యతలు స్వీకరించిన నవీన్‌కుమార్





విశాఖపట్నం : పట్టణ పేదరిక నిర్మూలన సంస్థ (మెప్మా) నూతన మిషన్ డైరెక్టర్‌గా జిఎస్ నవీన్‌కుమార్, ఐ.ఎ.ఎస్ సోమవారం మెప్మా రాష్ట్ర ప్రధాన కార్యాలయంలో బాధ్యతలు స్వీకరించారు. వీరికి పూర్తి అదనపు బాధ్యతలు అప్పగిస్తూ ప్రభుత్వం శనివారం ఉతర్వులు జారి చేయడం జరిగింది. ఉత్తరప్రదేశ్ కేడర్ కు చెందిన వీరు ఆంధ్ర ప్రదేశ్ కు మూడేళ్ళు డెప్యూటేషన్ పై రావడం జరిగింది. మెప్మా మిషన్ డైరెక్టర్ గా బాధ్యతలు స్వీకరించేందుకు వచ్చిన నవీన్ కుమార్ గారికి మెప్మా అదనపు మిషన్ డైరెక్టర్ శ్రీమతి శివ పార్వతి రాష్ట్ర స్థాయి అధికారులు మరియు సిబ్బంది సాదర స్వాగతం పలికి బాధ్యతలు స్వీకరించిన సందర్భంగా పుష్పగుచ్చాలు అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం అయన రాష్ట్ర కార్యాలయ విభాగాధిపతులు మరియు సిబ్బందితో సమీక్ష నిర్వహించి తగు సూచనలు చేశారు. ఈ సందర్భంగా నవీన్ కుమార్ ఐ.ఎ.ఎస్ మాట్లాడుతూ మెప్మా మిషన్ డైరెక్టర్గా బాధ్యతలు చేపట్టడం సంతోషంగా ఉందని పేదరిక నిర్మూలనకు, స్వయం సహాయక సంఘాల బలోపేతంతో పాటు గౌరవ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అత్యంత ప్రాధాన్యంగా ప్రవేశపెట్టిన వార్డు సచివాలయాల నిర్వహణ మరియు నవరత్న పథకాలలో భాగమైన వైఎస్సార్ ఆసరా, చేయూత, వైఎస్సార్ వడ్డీలేని ఋణాలను పారదర్శకంగా మరియు వ్యూహాత్మకంగా అమలు చేయాలని పిలిపునిచ్చారు. అలాగే రాష్ట్ర ప్రభుత్వం ద్వారా అమలు అయ్యే అన్ని పథకాలను అర్హులైన పట్టణ పేదలకు అందేలా తగు చర్యలు తీసుకుని పట్టణ పేదల జీవన ప్రమాణాలను మెరుగు పరిచేందుకు కృషి చేస్తానని ఈ సందర్భంగా తెలియజేశారు.

# ఆంధ్రభూమి విలేకరి కారునాయుడుకు కన్నీటి వీడ్కోలు



**ద్రిగ్భాంతికి గురైన విలేకర్లు, ప్రజాప్రతినిధులు**

పరవాడ : మండలానికి చెందిన సినియర్ పాత్రికేయుడు (అంధ్రభూమి)విలేఖరి రొంగలి కారునాయుడు తలసేమియా తెల్లరక్తకణాలు కొరత వ్యాదితో హైదరాబాద్ లో చికిత్సపొందుతూ అదివారము మరణించారు. ఈయన మృతదేహన్ని సోమవారము తెల్లవారజామున అయన స్వగ్రహము పరవాడ చేరుకుంది. ఈయన్ను చివరసారిగా చూసేందుకు గానూ జిల్లాలో గల జర్నిస్టులు, ప్రజిప్రతినిదిలు,స్ధానిక ప్రజలు అదికసంఖ్యలో హజరై అయనకు కన్నీటివీడ్కోలు తెలిపారు. మాజీఎమ్మెల్యేలు బండారుసత్యనారాయణ మూర్తి, గండిబాబ్జి, గణబాబు, పైల జగన్నాధరావు, మాసవరపు అప్పలనాయుడు, బండారు అప్పల నాయుడు, కన్నూరువెంకటరమణ, వియ్యపుచిన్నా, వైసిపి పెందుర్తి నియోజకవర్గఇంచార్జి అన్నంరెడ్డి అజయ్‌రాజ్, వైసీపీ సిఇసి సభ్యులు పైల శ్రీనువాసురావు, చుక్క రాము నాయుడు, సిరపురపు అప్పల నాయుడు, పైల సన్యాశిరాజు, జిల్లాకుచెందిన జర్నిలిష్టులు ప్రగాడ సంతాపాన్ని తెలియజేసారు. అంధ్రభూమి విలేరరిగా 1998 సంవత్స రములో పాత్రికేయరంగంలోకి అడుగు పెట్టిన అయన అంచెలు అంచెలుగా ఎదు గుతూ గాజువాక అంధ్ర భూమిఇంచార్జిగా బాద్య తలను స్వీకరించారు. రాజకీయ, వ్యవసాయ, సామాజిక, పారిశ్రామిక వార్తలు రాయడము పై కారు నాయుడుకు సాటి వేర్కోరు లేరు అనడములో ఎటువంటి సందేహములేదు. అందరితో మమేకమై ఉంటూ, జర్నిలిజం విలువలు కాపాడూతూ అజాత శత్రువుగా నిలిచారు. మృతదేహన్ని అయన సోదరడు రొంగలిఅప్పారావు చేతులు మీదుగా స్మశాన వాటికలో అంత్య క్రియలు జరిగాయి. ఈకార్యక్రమంలో కూంద్రపు సీతారామయ్య, బురదరాజు, పెదిశెట్టిశేఖర్, పైలహరేష్, గొర్లి గోపి, రెడ్డి శ్రీనువాసు రావు, పైల రామచంద్రరావు, బండారు రామారావు, పైల టివి అప్పారావు, అంజిరెడ్డి, పైల నరేష్ నియోజకవర్గంలో నాయకులు పరవాడ ప్రెస్‌క్లబ్ ప్రెసిడెంట్ లాలం కృష్ణ, గాజువాక, పరవాడ విలేకరులు మరియు పరిశ్రమ ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# 21వవార్డులో పలు అభివృద్ధి పనులకు భూమి పూజ



జగదాంబ : జివియంసి దక్షణ నియోజక వర్గం 21వార్డులో వార్డు పలు అభివృద్ధి పనులకు భూమి పూజ చేయించిన వి.ఎం.అర్.డి.ఎ.ద్రోణంరాజు శ్రీనివాస్, వార్డు లో లేపాక్షి సెంటర్ నుండి విశాఖ సెంట్రల్ షాపింగ్ మాల్ వరకు 17 లక్షల 50 వేల రూపాయలుతో బి.టీ.రోడ్స్, సి.సి.రోడ్డుల కొరకు, మరియు లేపాక్షి నుండి పోలీస్ క్వార్టర్స్ వరకు జండా చెట్టు నుండి టర్నల్ చౌల్ట్రీ వరకు 15 లక్షల 40 వేల రూపాయలు తో సీసీ.రోడ్స్. మురికి కాలువలు కొరకు మంతవారి వీధి 15 లక్షల రూపాయలతో కె.జి.హెచ్ వార్డు బాయ్ కాలనీ సీసీ డ్రెయిన్లు కొరకు 4 లక్షల రూపాయలు, వార్డులో మొత్తము 51 లక్షల 90వేల రూపాయలు తో సోమవారం జివిఎంసి అధికారులు వార్డు వైసీపీ కార్యకర్తలతో ద్రోణం రాజు శ్రీనివాస్ భూమి పూజ చేయించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మన ప్రియ తమ ముఖ్య మంత్రి వర్యులు వైఎస్.జగన్ మోహన్‌రెడ్డి మన ప్రాంతమైన విశాఖ అభివృద్ధి కొరకు ప్రత్యేకమైన దృష్టి పెట్టారని రానున్న ఉగాదికి అర్హులైన పేదలకు అందరికీ ఇళ్లపట్టాలు అందుతాయని ప్రతి పక్ష పార్టీల నేతలు వైఎస్సార్ పార్టీ పై చేస్తున్న దుష్ప్రచారాలు నమ్మ వద్దని అర్హులైన వారి అందరికీ ప్రతి నెల ఇస్తున్న పింఛన్లు అందుతాయని ఈ సందర్భంగా వార్డు ప్రజలకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జివియంసి అధికారులు జ.వెంకటేశ్వరరావు, ఇఇ.గణేష్, కిరణ్, వైసీపీ నాయకులు ఎక్స్‌కార్పొరేటర్ పొలిపిల్లిజ్యోతి వార్డు అధ్యక్షుడు దశమంతుల మాణిక్యాలు, పొలిపిల్లి రాజకుమార్, పెంటపిల్లి. సత్యనారాయణ, వైసీపీ నాయకులు మహిళా కార్యకర్తలు పాల్గొన్నారు.

# సేవ మార్గంలో అడ్డదిడ్డంగా వాహన పార్కింగ్‌లు

**- రహదారి పైనే ఇళ్ళు నిర్మాణ సామగ్రి - తీవ్ర ఇబ్బందులు ఎదుర్కుంటున్న పాదచారులు, వాహనదారులు**



కంచరపాలం : బర్ల కూడల నుండి తాటిచెట్లపాలెం వరకు జాతీయ రహదారి అనుకొని వున్న సేవ మార్గంలో నిత్యం పలువురు వాహన దారులు తమ ద్విచక్ర వాహనాలు ఆటో లను సేవ మార్గంలో అడ్డదిడ్డంగా పార్కింగ్ చేస్తున్నారు. అది చాలదు అన్నట్లు సమీపంలో ఇళ్ళ నిర్మాణాలు చేస్తున్న నిర్మాణదారులు సేవ మార్గం పైనే నిర్మాణ సామగ్రి ని డంప్ చేస్తున్నారు. దీంతో నిత్యం సేవ మార్గం పై రాకపోకలు సాగిస్తున్న పలువురు వాహన దారులు, పాదచారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ముఖ్యంగా సేవ మార్గం పై ఎక్కువగా ఆటోలు రాకపోకలు సాగిస్తూ ఉంటాయి . ఎక్కడి కక్కడ రహదారి గుండా పలువురు తమ వాహనాలు పార్క్ చేసి ఉంచడంతో తీవ్ర రద్దీ ఏర్పడుతుంది. ఆ సమయంలో నిత్యం పాఠశాలకు, కళాశాలకు, ఉద్యోగాలకు వెళ్లే వాళ్ళు సమయానికి గమ్యస్థానానికి చేరుకోలేక పోతున్నామని అందోళన వ్యక్తం చేస్తున్నారు. చుట్టూ కొండవాలు ప్రాంతాలు కావడంతో సమీప సేవ మార్గంపై రోజులు తరబడి తమ వాహనాలకు నిలుపుతున్నారని వాహనదారులు ఆరోపి స్తున్నారు. మరో ప్రక్క సమీపంలో ఇల్లు నిర్మాణాలు చేపడుతున్న నిర్మాణ దారులు సైతం సేవామార్గం పైనే నిర్మాణ సామగ్రి ఉంచడంతో సమస్య తీవ్రతరమౌతుంది.

ఇప్పటికైన ట్రాఫిక్ పోలీసు లు స్పందించి సేవ మార్గంపై వాహనాలు పార్కింగ్ చేస్తున్న వాహనదారులపై చర్యలు తీసుకోవాలని పలువురు వాహన దారులు, పాదచారులు కోరుతున్నారు.

# స్పందన ఫిర్యాదుల పరిష్కారానికి ప్రథమ ప్రాధాన్యతనివ్వండి

**- జివియంసి స్పందనకు 175 ఫిర్యాదులు - కమిషనర్ డా.జి.సృజన**



విశాఖపట్నం : జివియంసి కమిషనర్ డా.జి.సృజన స్పందన కార్యక్రమంలో సోమవారం ఫిర్యాదుదారుల నుండి ఫిర్యాదులను స్వీకరించారు. అవి సాధ్యమైనంత త్వరగా పరిష్కరించాలని అధికారులను ఆదేశించి యున్నారు. అదేవిధంగా ఫిర్యాదు పరిష్కారం అయిన తరువాత ఆ విషయాన్ని ఫిర్యాదుదారుకు తెలియ జేయడంతోబాటు స్పందన రిజిష్టర్‌లో నమోదు చేయా లని వివరించారు.

జివిఎంసి ప్రధాన కార్యాలయంలో మరియు జోనల్ కార్యాలయాల్లో సోమవారం నిర్వహించే స్పందన కార్యక్రమానికి మొత్తం 175 ఫిర్యాదులు అందాయి. పిర్యాదులలో ప్రధాన కార్యాలయానికి సంబంధించి 78, ఒకటవ జోన్‌కు సంబంధించి 12, రెండవ జోన్‌కు సంబంధించి మూడు, నాలుగవ జోన్‌కు సంబంధించి 11 , ఐదవ జోన్‌కు సంబంధించి 55, ఆరవ జోన్‌కు సంబంధించి 15, భీమిలి జోన్‌కు సంబంధించి ఒకటి ఫిర్యాదు లందాయి. వీటిలో టౌన్‌ప్లానింగ్ విభాగంకు సంబంధించి 27, ప్రజారోగ్యవిభాగానికి సంబంధించి15, ఇంజనీరింగ్ విభా గానికి సంబంధించి 43, హార్టికల్చర్ విభాగానికి సంబంధించి 5, యుసిడి విభాగానికి సంబంధించి 23, జె.డి మరియు...

ఎఫ్ఎ అండ్ ఎఓ (ఎఫ్ఎసి)కు సంబంధించి 5, అదనపు కమిషనర్-1 విభాగానికి సంబంధించి రెండు, అదనపు కమిషనర్-2 విభాగానికి సంబం ధించి రెండు, డిప్యూటి కమిషనర్ రెవిన్యూ విభాగంకు 24, ఇతరులకు సంబంధించి 29 పిర్యాదులు అందాయి.

# మామిడిపాలెంలో ఘనంగా దుర్గాదేవి ఆలయ వార్షికోత్సవం



అనకాపల్లి : మండలంలో మామిడిపాలెం గ్రామంలో సోమవారం దుర్గాదేవి ఆలయ 8 వ వార్సికోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా ఆలయం వద్ద వేకువ జామునుండి ప్రత్యేక పూజలు నిర్వహించారు పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొని అమ్మవారికి మొక్కుబడులు తీర్చుకున్నారు. ఆలయ వార్సికోత్సవ సందర్భంగా ఆలయంతోపాటు, గ్రామాన్ని విద్యుత్ దీపాలతో అలంకరించారు. అలాగే బారీ డప్పు వాయిద్యాలు, కోలాటాలు, సన్నాయిమేళాలు, నడుమ అమ్మ వారి సారే ఊరేగింపు గ్రామపురవీధుల్లో ఊరేగించారు. మద్యాహ్నం ఆలయం వద్ద భారీ అన్నసమారాధన నిర్వహించారు. ఈ మేరకు గ్రామంలో జిల్లా స్ధాయి ఎడ్ల పందాల పోటీలు నిర్వహించారు. గెలు పొందిన విజేతలకు తెలుగుదేశంపార్టీ అర్బన్ జిల్లా ఉపాధ్యక్షులు మళ్ల సురేంద్ర, కొణతాల శ్రీను, మాజీ సర్పంచ్ కరణం శ్రీను (చెక్కలన్న), మాకవరపు సత్యనారాయణ, నగదు బహుమతులు అందజేశారు.



# అర్హులైన వారందరికి పింఛన్లు అందిస్తాం

## నర్సీపట్నం ఎమ్మెల్యే ఉమాశంకర్‌గణేష్



నర్సీపట్నం: అర్హులైన వారికి ఎట్టి పరిస్థితుల్లో పింఛన్ రద్దు కాదని, అర్హులై ఉన్న వారందరికి పింఛన్లు తప్పనిసరిగా అందిస్తామని నర్సీపట్నం ఎమ్మెల్యే పెట్ల ఉమాశంకర్‌గణేష్ అన్నారు. సోమవారం నర్సీపట్నం ఎంపిడిఒ కార్యాలయంలో పింఛన్లపై నిర్వహించిన అధికారులతో రివ్యూ సమావేశంలో నిర్వహించారు. తొలగించిన పింఛన్లు, తొలగించడానికి కారణాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ అర్హులకు ఎట్టి పరిస్థితుల్లో అన్యాయం జరగదన్నారు. ఇప్పటికే అర్హులై ఉన్న ప్రతీ ఒక్కరికి సంక్షేమ పథకాలు అందిస్తున్నామన్నారు. సచివాలయ సిబ్బంది, వాలంటీర్లు బాధ్యతగా పని చేసి ప్రభుత్వానికి మంచి పేరు తీసుకురావాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఒ జయమాధవి, ఈఒపిఆర్‌డి సిహెచ్.ప్రేమలీల, కార్యాలయ ఎఒ రమణబాబు, వైసిపి మండల పార్టీ అధ్యక్షులు సుర్ల సత్యంనాయుడు, పంచాయతీ కార్యదర్శులు, వాలంటీర్లు పాల్గొన్నారు.

# గంటానూకరాజును అరెస్ట్ చేయడం అమానుష చర్య



భీమునిపట్నం: భీమిలి డివిజన్ టిడిపి అధ్యక్షులు గంటా నూకరాజుని అరెస్ట్ చేయడం చాలా అమానుషమైన చర్య అని తెలుగుదేశం పార్టీ తగరపు వలస డివిజన్ అధ్యక్షులు తమ్మిన సూరిబాబు అన్నారు. భీమిలి టీడీపీ పార్టీ కార్యాలయంలో విలేకరులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భీమిలి గ్రామదేవత శ్రీ నూకాలమ్మ అమ్మవారి ఆలయం కలశ ప్రతిష్ట ప్రారంభోత్సవం సందర్భంగా గౌరవంగా ఆహ్వానిశీచుటకు ఆలయ అభివృద్ధి కమిటీ, ఉత్సవ కమిటీ, ఎండోమెంట్ కార్యనిర్వహణాధికారి కీర్తి శ్రీనివాసరావు తో కలసి ఆహ్వానిశీచుటకు వెళితే గంటా నూకరాజు మీద వ్యక్తిగతమైన కక్షతో మంత్రి అవంతి శ్రీనివాసరావు పోలీసులతో అక్రమ అరెస్ట్ చేయించారని చెప్పారు. ఇలాంటి అరెస్టులు సరైనవి కావని మీరు ప్రజల నాయకులని, పార్టీ నాయకులు కాదని గుర్తు చేసుకోవాలని, ఎవరైనా వివిధ సమస్యలకోసం మిమ్మల్ని కలవడానికి వస్తుంటారని తెలుగుదేశం పార్టీ రాకూడదని నిర్ణయించుకున్నారా అని ప్రశ్నించారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు చోడిపిల్లి సాయి, రవ్వ వెంకటరావు, బడికంఠం నీలకంఠం, పైడిపల్లి నర్సింగరావు, గురుమూర్తి, నమ్మి శ్రీరామ్, వాసుపల్లి రమేష్ , రాంబాబు, బర్ల సూర్య నారాయణ, నాయకులు కార్యకర్తలు, పాల్గొన్నారు.

# 1న శెట్టిబలిజ వధూవరుల పరిచయ వేదిక



కాకినాడ : కాకినాడ రూరల్ ఇంద్రపాలెంలో శెట్టిబలిజ కళ్యాణమండపం తొలి వార్షికోత్సవం సందర్భంగా మార్చి1న శెట్టిబలిజ వధూవరుల ఉచిత పరిచయ వేదిక ఏర్పాటు చేయడం జరిగిందని మాజీ ఎమ్మెల్యే పిల్లి ఆనంతలక్ష్మి సత్యనారాయణమూర్తి తెలిపారు.సోమవారం కళ్యాణమండపంలో శెట్టిబలిజ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో జరిగిన పాత్రికేయుల సమావేశంలో మాట్లాడుతూ తమ పదవీ కాలంలో శెట్టిబలిజ సామాజిక వర్గ అభివృద్ధికి కృషి చేసామని, అందులోభాగంగా కళ్యాణమండపం నిర్మిచడం జరిగిందని తెలిపారు.

పరిచయ వేదికను ప్రతి ఒక్కరూ వినియోగించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో కొప్పిశెట్టి అప్పలరాజు,గుత్తుల కృష్ణ, అనుసురి ప్రభాకరరావు, తిరుపతి రావు,టేకిమూడి శ్రీనివాసరావు,కొప్పిశెట్టి మురళీ శ్రీనివాస్,తదితరులు పాల్గొన్నారు.

# పేదలకు దుస్తులు పంపిణీ



కాకినాడ: కళాకారుడు రిటైర్డ్ తపాలా ఉద్యోగి తురగా సూర్యరావు,శేషు కుమారి దంపతులకు 45వ పెళ్లిరోజు వేడుకల సందర్భంగా వాకర్స్ అసోసియేషన్ నాయకుడు అడబాల రత్న ప్రసాదరావు ఆధ్వర్యంలో పేదలకు దుస్తులు పంపిణీచేసారు.

ఈసందర్భంగా తురగా దంపతులను ఘనంగా సత్కరించారు.

ఈ కార్యక్రమంలో శిరీష పలువురు సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# ముగిసిన నెహ్రూ యువ కేంద్ర బ్లాక్‌లెవెల్ వాలీబాల్ పోటీలు

కాకినాడ : భారత ప్రభుత్వ నెహ్రూ యువ కేంద్ర కాకినాడ శాఖ సహకారంతో మదర్ ఇండియా ఇంటర్ నేషనల్ ఆధ్వర్యంలో తూర్పుగోదావరి జిల్లా ఉప్పాడ కొత్తపల్లిలో వాలీబాల్ టోర్నమెంటును (బ్లాక్ లెవెల్) స్ధాయిలో పోటీలు నిర్వహించారు.ఉప్పాడ కొత్పల్లి కె ఎస్‌ఈజెడ్ ఉన్నత పాఠశాల ప్రాంగణంలో ఈనెల 14నుండి 16 వరకు బ్లాక్ లెవెల్ స్ధాయిలో వాలీబాల్ పోటీలు నిర్వహించి నట్లు మదర్ ఇండియా ఇంటర్ నేషనల్ సంస్థ అధ్యక్షుడు పిల్లి తిరుపతి రావు తెలిపారు.ఈవాలీబాల్ పోటీలు నెహ్రూయువ కేంద్ర కాకినాడ శాఖ ఆర్ధిక సహాయంతో నిర్వహించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమం ముగింపు సభకు ముఖ్యఅతిధిగా నెహ్రూ యువ కేంద్ర యూత్ కో-ఆర్డినేటర్ ఎస్.కీర్తన మాట్లాడుతూ యువతను వారిలో ఉన్న ప్రతిభను గ్రామీణ ప్రాంతాలలో వెలికి తీసేందుకు క్రీడలు దోహదపడతాయని కేంద్ర ప్రభుత్వం వారు యువత కోసం ఎన్నో కార్యక్రమాలు రూపొందించారన్నారు. ఈ కార్యక్రమానికి గౌరవ అతిధిగా డా.మానికి రెడ్డి సత్యనారాయణ పాల్గొని మాట్లాడుతూ తాను గతంలో నెహ్రూ యువ కేంద్ర సంఘటన్‌లో జిల్లా యూత్ అడ్వైజరీ మెంబర్‌గా పనిచేసానని ఆసమయంలో సంస్థ తరుపున యువతను ప్రోత్సహించేందుకు అనేక కార్యక్రమాలు నిర్వహించినట్లు తెలిపారు. అనంతరం ప్రస్తుత కో-ఆర్డినేటర్ ఎస్.కీర్తన చాలా చురుకుగా ప్రతి కార్యక్రమంను చక్కగా ప్లానింగ్ చేస్తూ నిర్వహిస్తున్నట్లు తెలిపారు.మరొక ఆత్మీయ అతిధి ప్రముఖ సివిల్ ఇంజనీర్ గట్టి చిన సత్యనారాయణ పాల్గొని మాట్లాడుతూ యువతకు క్రీడల వలన శారీరకంగా,మానసికంగా మంచి ఆరోగ్యమేకాక వారిలో ఉన్న ప్రతిభ వెలుగులోనికి వస్తుందని అన్నారు. ఈకార్యక్రమంలో మాదిరెడ్డి దొరబాబు,పులగల రాజు, తొమ్మండ్రు ముఖేష్ కుమార్ ,కటారి సోమన్న, మాతా కుమార్, టి. అనీల్ కుమార్ , పెనుమళ్ళ కృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# కేంద్ర బడ్జెట్‌లో రాష్ట్రానికి మొండిచేయి

## నిరసనగా వామపక్షల ఆద్వర్యంలో దర్నా



విశాఖ సిటీ: ప్రత్యేక హోదా విభజన హామీల సాధనకు అఖిలపక్షం వేయాలని,పోలవరం ప్రాజెక్టుకు వెంటనే నిదులు విడుదల చేయాలని, రామాయపట్నం పార్టు, కడప ఉక్కు ఫ్యాక్టరీ నిర్మాణాలు చేపట్టాలని, కేంద్ర బడ్జెట్‌లో రాష్ట్రానికి తీరని అన్యాయం చేయాడాన్ని ఖండిస్తు సోమవారం జివిఎంసి గాందీ విగ్రహం వద్ద లెఫ్ట్‌పార్టీల ఆద్వార్యంలో ధర్న జరిగింది.

ఈ సందర్భంగా సిపిఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి కా॥ జెవి సత్యనారాయణ మూర్తి, సిపిఐ (ఎం) నగర కార్యదర్శి డా॥బి గంగారావులు మాట్లాడుతూ మన రాష్టనికి న్యాయంగా రావాల్సిన వాటా రాకపోగా 15వ ఆర్థిక కమిషన్ సిఫార్సులతో రాష్ట్రానికి రూ.1500 కోట్ల నష్టం వచ్చింది. ముఖ్యంగా ఉపాధి కల్పనకు తోడ్పడే పరిశ్రమలు పెట్టకపోగా పెట్టుబడి ఉపసంహరణ, పిపిపి మోడల్ పేరుతో ప్రతిష్టాత్మకమైన విశాఖ ఉక్కు, ఎల్.ఐ.సి., రైల్వే వంటి సంస్థల ఉనికికే ప్రమాదం వచ్చింది. విద్య, వైద్యం, వ్యవసాయం, గ్రామీణ ఉపాధి, సామాజిక న్యాయం, సంక్షేమ కార్యక్రమాలకు మొత్తం బడ్జెట్‌లో వాటా తగ్గించారు. ఉపాధి హామీ పథకానికి 9500 కోట్లు కోత పెట్టారు. విద్యా రంగంలో విదేశీ పెట్టుబడులను ఆహ్వానించడం వలన చదువు మరింత ఖరీదవుతుంది. పట్టణీకరణ పేరుతో వ్యవసాయం, గ్రామీణాభివృద్ధి నడ్డి విరగ్గొట్టుతోంది. పన్ను ఎగవేతదారులకు, కార్పొరేట్ కంపెనీలకు, వ్యవసాయ మార్కెట్లకు పూర్తి స్వేచ్ఛనిచ్చారు. విశాఖనగరం ప్రభుత్వరంగ పరిశ్రమలు వలనే అభివృద్ధి చేందింది, ఈ నిర్ణయం వట్ట నగరం అభివృద్ధి కుంటు పడుతుందని అన్నారు. గత ఆరు సంవత్సరాలుగా పెండింగులో ఉన్న ప్రత్యేక హోదా, విభజన హామీల ఊసు లేదు. పోలవరం రాజధాని, కడప ఉక్కు, రామాయపట్నం పోర్టు నిర్లక్ష్యానికి గురయ్యాయి. వెనుకబడిన రాయలసీమ, ఉత్తరాంధ్ర, ప్రకాశం, నెల్లూరు తదితర జిల్లాలకు ప్యాకేజి ఇవ్వకుండా నిరాశపరిచింది. బడ్జెట్‌తో సంబందం లేకుండానే పెట్రోలు, డీజిల్, గ్యాస్ ధరలను అనేక సార్లు పెంచింది. అభివృద్ధి పేరుతో అరచేతీలో వైకుంఠం చూపెట్టి జనాన్ని పాతాళంలోకి నెట్టింది.

మొత్తంమీద బడా కార్పొరేట్లు, పన్ను ఎగవేతదారులకు అమృతం, సామాన్య ప్రజలకు విషం పంచింది కేంద్ర బడ్జెట్. ఈ విధంగా రాష్టం పట్ల వివక్షత, నిర్లక్ష్యం, పేద, మధ్య తరగతి ప్రజలపై భారాలు మోపుతున్నా ఆధికారంలో ఉన్న వైసిపి ప్రభుత్వం కనీసం నోరుమెదపక పోవడం,ఎన్నికల ముందు 25 ఎంపిలు ఇస్తే రాష్టనికి ప్రత్యేకహోదా తేస్తమని ప్రకటించి 23 మంది ఎంపి లు ఉన్నా కూడా హోదాకై పోరాటం చేయక పోగా మోడీ, అమిత్‌షలను ప్రసన్నం చేసుకోనేందుకు డీల్లీచుట్టు ప్రదక్షిణలు చేస్తూ రాష్ట్ర అభివృద్దిని విస్మరించడం దుర్మార్గమని అన్నారు.

ఈ ధర్నాలో వామపక్షపార్టీల నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని కేంద్ర, రాష్ట్రప్రభుత్వల వైఖరిలను నిరసించారు.

# పిఠాపురంలో జనసేన, టి.డి.పిలకు ఎదురు దెబ్బ

## ఎమ్మెల్యే దొరబాబు సమక్షంలో వైఎస్సార్‌సీపీలో చేరిన కీలక నేతలు



పిఠాపురం : తూర్పుగోదావరి జిల్లా పిఠాపురం నియోజకవర్గంలో జనసేన, తెలుగుదేశం పార్టీలకు ఎదురు దెబ్బ తగిలింది. ఇరు పార్టీలకు చెందిన కీలక నేతలు కురుమళ్ళరాంబాబు,సూరవరపు సురేష్,వర్ధినీడి సుజాత వందలాది మంది కార్యకర్తలతో వైఎస్సార్‌సీపీలో చేరారు. ఇప్పటికే గత ఎన్నికల్లో సత్తా చాటుతామంటూ నోటీసు మందిన జనసేన,పోటీలో ఉన్న తెదేపాలు ఘోర ఓటమిని చవిచూసాయి. స్థానిక ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో ఇరు పార్టీలక చెందిన కీలక నాయకులు ఆయా పార్టీలను వీడంటంతో కునికే నక్క మీద తాటికాయ పడిందన్న చందంగా తయారయింది. స్థానిక వైఎస్సార్ సీపీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో వీరందరికి ఎమ్మెల్యే దొరబాబు వైఎస్సార్‌సీపీ కండువాలు వేసి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు.ఈ సంధర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్ మోహన రెడ్డి ప్రజా సంక్షేమ పాలనే లక్ష్యంగా ముందుకు వెళు తునాన్నరని, వైఎస్సార్‌సీపీ అధికారం చేపట్టిన ఆనతి కాలంలోనే వాలంటరీ మరియు సచివాలయ వ్యవస్థలను ఏర్పాటు చేసారని, తద్వారా ప్రభుత్వ పథకాలు క్షేత్ర స్థాయిలో అర్హులైన ప్రతి ఒక్కరికి అందించేందుకు ఈ వ్యవస్థలు ఎంతగానో ఉపయోగపడుతున్నాయని తెలిపారు. కుల,మత,ప్రాంత, పార్టీ తారతమ్యాలు లేకుండా రాష్ట్రంలో ప్రజారంజక పాలనకొనసాగుతుందని, అందువలననే ఈరోజు ఎంతో మంది ఇతర పార్టీలకు చెందిన కీలక నాయకులు, కార్యకర్తలు పార్టీలో చేరుతున్నారని అన్నారు. మాజీ ఎంపిపి కురుమళ్ళ రాంబాబు మాట్లాడుతూ తాను జనసేన నుండి వైఎస్సార్‌సీపీలో చేరానని, జనసేనకు మరియు వైఎస్సార్‌సీపీకి మద్య చాలా తేడా ఉందని, జనసేన కేవలం సినీ అభిమానంతో మాత్రమే నడుస్తుందని,, వైఎస్సార్‌సీపీ ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా నడుస్తుందని తెలిపారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో పార్టీ గెలుపే లక్ష్యంగా పని చేస్తానని అన్నారు. నాయకులు సూరవరపు సురేష్ మాట్లాడుతూ జనసేన అదినేత పవన్‌కల్యాణ్ చెప్పే మాటలకు చేసే పనులకు పొంతన ఉండదని విమర్శించారు. సీఎం జగన్ ప్రవేశపెట్టిన నవరత్నాలు అన్ని వర్గాలకు మేలు చేసే విధంగా ఉన్నాయన్నారు. జరుగనున్న ఎన్నికల్లో పార్టీ కోసం కష్టపడి పని చేస్తానని అన్నారు. ఈకార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ నాయకులు గండేపల్లి బాబి, బొజ్జా రామయ్య, మొహిద్దీన్, వేణుం నారాయణరావు, బొజ్జా దొరబాబు, మార్నీడి రంగబాబు, నల్లమిల్లి పవన్ కుమార్, పాలిక ప్రవీణ్, పచ్చిమళ్ళ జ్యోతి, అయితే శోభ అధిక సంఖ్యలో నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# 20న ఎంసెట్ నోటిఫికేషన్

కాకినాడ : ఈ నెల 20వ తేదీన ఆంధ్రప్రదేశ్ ఎంసెట్ నోటిఫికేషన్‌ను విడుదల చేసేందుకు ఆంధ్రప్రదేశ్ ఉన్నత విద్యామండలి షెడ్యూల్‌ను ఖరారు చేసింది. ఈమేరకు ఇటీవల అమరావతిలో జరిగిన ఎపి ఎంసెట్ -2020 మేనేజ్‌మెంట్ కమిటీ సమావేశంలో ఈమేరకు నిర్ణయాన్ని ప్రకటించింది. ఎంసెట్ కన్వీనర్, జెఎన్టీయుకె ప్రొఫెసర్ రవీంద్ర ఈమేరకు ఇప్పటికే కసరత్తు పూర్తిచేశారు.

దాదాపు 4 రోజులపాటు ఏప్రిల్‌లో జరుగనున్న ఈ ఏపీ ఎంసెట్ నిర్వహణపై తగినవిధంగా షెడ్యూల్‌ను తయారు చేసేందుకు కన్వీనర్ రవీంద్ర, జెఎన్‌టియుకె వీసీ ఏపీ ఎంసెట్ ఛైర్మన్ రామలింగరాజు, ఉన్నత విద్యామండలి అధికారులు ఎంసెట్ నిర్వహణపై పగడ్బందీ ఏర్పాట్లు చేస్తున్నారు. పూర్తిగా ఆన్‌లైన్‌లో నిర్వహించే ఎంసెట్ కోసం అవసరమైన ప్రశ్నాపత్రాలను అత్యంత రహస్యంగా తయారు చేసేందుకు కన్వీనర్ రవీంద్ర మంగళవారం వరకూ రాష్ట్రంలో పర్యటిస్తూ,వివిధ భాషలలో ప్రశ్నాపత్రాల రూపకల్పనకు నిపుణులతో ఇప్పటికే భేటీ అవుతున్నారు.

ఒకరికి తెలియకుండా ఒకరికి ప్రశ్నపత్రం రూపకల్పన అప్పగించడమే కాక, వివిధ మాధ్యమాలలో ఆ ప్రశ్నాపత్రాలను అనువదించే ందుకు కూడా ప్రయత్నాలు ముమ్మరం చేశారు. ఎపి ఎంసెట్ మాజీ కన్వీనర్, ప్రొఫెసర్ సాయిబాబు సూచనలు సలహాలతోపాటు ఎంసెట్‌లో పనిచేసిన అసిస్టెంట్ / అడిషనల్ కన్వీనర్ల సహకారంతో పరీక్షలకు ఏర్పాట్లు పూర్తి చేయనున్నారు.

# భీమా అందజేత



భీమునిపట్నం: స్థానిక ఎగువ పేట గ్రామానికి చెందిన వాసుపల్లి లక్ష్మణరావు 46 సంలు అనారోగ్యంతో మరణించారు. ఈయనకు వై.ఎస్. ఆర్.భీమా రెండు లక్షలు లు వర్తిస్తుంది. తక్షణ సహాయం కింద ఐదు వేలు లక్ష్మణరావు భార్య దుర్గ కి అందజేశారు.ఈ కార్యక్రమంలో వై.ఎస్. ఆర్. సి.పి.పట్టణ ప్రధాన కార్యదర్శి అల్లిపిల్లి నర్సింగరావు,బి.సి.సెల్. అధ్యక్షుడు వాసుపల్లి కొండబాబు, వై.ఎస్. ఆర్. భీమా మిత్ర పోతిన వెంకట లక్ష్మీ, వార్డు వాలంటీర్ల్ పాల్గొన్నారు.

# వీధి దీపాలు వెలగక గ్రామస్తులు ఇబ్బంది

భీమునిపట్నం : స్థానిక నేరెళ్ళ వలస కాలనీలో గత మూడు వారాలుగా వీధి దీపాలు వెలగక ఇబ్బంది పడుతున్నట్లు స్థానిక జోనల్ కార్యాలయంలో అధికారులకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆ వినతి పత్రం లో గత మూడు వారాల నుంచి వీధిలైట్లు వెలగకపోవడంతో ఆప్రాంత ప్రజలు చాలా ఇబ్బందులు పడుతున్నారని ఈ విషయం పై అధికారులు తక్షణమే చర్యలు తీసుకుని లైట్లు పునరుద్ధరించాలని గ్రామస్తులు ఆ వినతిపత్రం లో కోరారు.

# మహాశివరాత్రికి ప్రత్యేక బస్సులు

గొలుగొండ: ఈ నెల 21, 22, 23 మహాశివరాత్రి ఉత్సవాలు సందర్భంగా గొలుగొండ గ్రామం నుంచి దారమఠం శివాలయాలంకు భక్తులు తరలించడానికి 20 ఆర్టీసీ బస్సులు ఏర్పాటు చేస్తున్నట్లు ఆర్టీసీ డిపో మేనేజర్ సిహెచ్.సూర్యపవన్‌కుమార్ తెలిపారు. సోమవారం డిపో నుంచి ఆర్టీసీ అధికారులు దార మఠం వెళ్లే రోడ్డును పరిశీలించడం జరిగింది. గొలుగొండ నుంచి కొత్తపాలెం మధ్య వరకు రోడ్డుకిరువైపులా జంగిల్ తొలగించాలని ఆయనన్నారు. ప్రతి సంవత్సరం మహాశివరాత్రి ఉత్సవాలకు ఈ పుణ్యక్షేత్రానికి మూడు రోజుల పాటు ఆర్టీసి బస్సులు నడపడం జరుగుతాయని ఆయన తెలిపారు. ప్రయాణికులు కూడా సురక్షితమైన ప్రయాణం కోసం ఆర్టీసీ బస్సులను వినియోగించుకోవాలని ఆయన కొరారు. నర్సీపట్నం నుంచి కళ్యాణపులోవకు 50 బస్సులు తిప్పడం జరుగుతుందని, అలాగే నర్సీపట్నం నుంచి ఎలమంచిలి పంచదార్ల జాతరలకు 10 బస్సులు తిప్పడడం జరుగుతుందని ప్రయాణికులకు పూర్తి సౌకర్యవంతమైన ప్రయాణం అందించడం జరుగుతుందని వారు తెలిపారు.

# విద్యా, ఉపాది పైన సెమినార్ పోస్టర్ ఆవిష్కరణ

## - డివైఎఫ్ఐ



విశాఖపట్నం: ప్రభుత్వ విదానాలు - విద్యా, ఉపాధి అన్న అంశం పైన సెమినార్ పోస్టర్‌ని డివైఎఫ్ఐ నాయకులు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా నగర కార్యదర్శి రాజు మాట్లాడుతూ సెమినార్ కి డివైఎఫ్ఐ జాతీయ కార్యదర్శి అభయ్ ముఖర్జీ, రాష్ట్ర కార్యదర్శి సూర్యారావు పాల్గొంటున్నారని తెలిపారు. ఫిబ్రవరి 20న పౌర గ్రంధాలయంలో సెమినార్ జరుపుతున్నామని చెప్పారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు, యువత పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని కోరుతున్నామని తెలిపారు. ఈ పోస్టర్ ఆవిష్కరణలో నగర నాయకులు గణేష్, రాము తదితరులు పాల్గొన్నారు.

### భీమిలి వ్యవసాయ మార్కెట్ కమిటీ అధ్యక్షుడుగా దాట్ల వెంకట అప్పల ప్రసాదరాజు (పెదబాబు)



భీమునిపట్నం: భీమిలి వ్యవసాయ మార్కెట్ కమిటీ అధ్యక్షుడు దాట్ల వెంకట అప్పల ప్రసాదరాజు (పెదబాబు), ఉపాద్యక్షుడు గా కోరాడ పాపారావులను ప్రభుత్వం నియమిస్తూ ఆదేశాలు జారీ చేసింది. వీరితో పాటు 17 మంది ని డైరెక్టర్ల గా నియమించారు.

# విద్యార్థులకు దృవ పత్రాలు పంపిణీ

భీమునిపట్నం: ఆదర్శ హిందీ ప్రేమీ మండలి భీమునిపట్నం ఆధ్వర్యంలో గత ఏడాది సెప్టెంబరు లో నిర్వహించిన హిందీ పరీక్షల్లో 70 మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారు. వీరికి గౌరవ అధ్యక్షుడు గంటా. నూకరాజు విద్యార్థులకు దృవ పత్రాలు పంపిణీ చేశారు.

# మతిస్థిమితం లేని యువతిని తల్లిదండ్రులకు అప్పగించిన దిశా వన్ స్టాప్ సెంటర్

కాకినాడ: ఒంటరిగా తిరుగుతున్న 22 సంవత్సరముల వయసు కలిగిన సిరిపల్లి బేబీ అలియాస్ దేవి అనే యువతిని గొల్లప్రోలు పోలీసు వారు వసతి మరియు సంరక్షణ నిమిత్తం దిశ వన్ స్టాప్ సెంటర్‌కు తీసుకు రావడం జరిగినది.

దిశ వన్ స్టాప్ సెంటర్ సిబ్బంది మరియు గొల్లప్రోలు పోలీస్ వారి ఎంక్వైరీ లో ఆ యువతి వై రామవరం నకు చెందిన యువతి గా గుర్తించి వైరామవరం ఎస్సై కి విషయం చెప్పడం జరిగినది ఎస్సై యువతి వదిన (ఆశా వర్కర్)కు సమాచారం అందించడం జరిగినది. ఎస్సై సమాచారం అందించినప్పటికీ యువతికి సంబంధించిన బంధువులెవరు ది.14.02.2020 వరకు దిశ వన్ స్టాప్ సెంటర్‌కు రాలేదు ది.15.02.2020 న వన్ స్టాప్ సెంటర్ లో తాత్కాలిక వసతి ఐదు రోజుల గడువు ముగిసినందున ప్రాజెక్ట్ డైరెక్టర్ స్త్రీ మరియు శిశు సంక్షేమ అభివృద్ధి సంస్థ కాకినాడ వారి ఆదేశాల మేరకు యువతిని అన్ని వసతులతో కూడిన ప్రత్యేక హోమ్ గుంటూరు జిల్లాలోని పొన్నూరు మండలం చేబ్రోలు లో ఉన్న శాం తోమ్ కరుణాలయం కు దిశ సిబ్బంది తీసుకు వెళ్లడం జరిగినది

# పాలనా భాషగా తెలుగుకు ప్రాధాన్యత

## అధికార భాషా సంఘం అధ్యక్షుడు యార్లగడ్డ లక్ష్మీప్రసాద్



శ్రీకాకుళం: పాలనా భాషగా తెలుగుకు అత్యంత ప్రాధాన్యతను ఇవ్వాలని రాష్ట్ర అధికార భాషా సంఘం అధ్యక్షులు ఆచార్య యార్లగడ్డ లక్ష్మీప్రసాద్ అన్నారు. జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ప్రభుత్వ శాఖల్లో చేపడుతున్న ఉత్తర ప్రత్యుత్తరాల తీరును సోమవారం అధికార భాషా సంఘం పరిశీలించింది. ఈ సందర్భంగా అధ్యక్షులు లక్ష్మీప్రసాద్ మాట్లాడుతూ తెలుగును అత్యధికంగా ఉత్తర ప్రత్యుత్తరాల్లో వినియోగించాలని అన్నారు.

ఆంగ్ల భాషా వ్యామోహంతో ఆంగ్ల భాష వినియోగం అధికంగా చేస్తున్నారని పేర్కొన్నారు. తెలుగును వినియోగించగలిగే పరిస్థితిలో ఉండి కూడా ఆంగ్లాన్ని వినియోగించడం జరుగుతుందని దానిని తగ్గించాలని సూచించారు. అన్ని శాఖలు తమ ఉత్తరప్రత్యుత్తరాల్లో ప్రతి నెల కొంత శాతం మేర పెంచుకుంటూ తద్వారా తెలుగు భాషను పాలనా భాషగా అధికంగా వినియోగించాలని కోరారు. అన్నింటిలో తెలుగు వాడకం చేయవచ్చని ఆయన పేర్కొన్నారు. శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాల్లో శిలాఫలకాలను తెలుగులో వేయవచ్చని అన్నారు. గత ఐదు సంవత్సరాలుగా అధికార భాషా సంఘం రాష్ట్రంలో లేదని, ముఖ్య మంత్రిగా జగన్ మోహన్ రెడ్డి బాధ్యతలు చేపట్టిన తరువాత రాష్ట్ర అధికార భాషా సంఘాన్ని నియమించడం జరిగిందని పేర్కొన్నారు. శ్రీకాకుళం మాండలికం గొప్పదని దానిని పరిరక్షించుకోవాలని సూచించారు. తెలుగు భాషను, సంస్కృతిని పరిరక్షించుకొనుటకు సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహిస్తుండాలని ఆయన అన్నారు. ఈ సందర్భంగా తెలుగు భాష, తెలుగువాడి గొప్పదనాన్ని తెలియజేస్తు సి.నా.రే రచించిన పద్యాన్ని వినిపించారు.

దస్త్రాల్లో శత శాతం తెలుగు వినియోగిస్తున్న శాఖలకు అభినందనలు : జిల్లాలో శత శాతం తెలుగును ఉత్తర ప్రత్యుత్తరాలలో, దస్త్రాల్లో వినియోగిస్తున్న సమాచార పౌర సంబంధాల శాఖ (డిపిఆర్ఓ కార్యాలయం), డివిజనల్ పౌరసంబంధాల అధికారి కార్యాలయం, జిల్లా నీటి యాజమాన్య సంస్థ, వజ్రపు కొత్తూరు ఎంపిడిఓ కార్యాలయాలను అధ్యక్షులు అభినందించారు. ఆర్ అండ్ బి శాఖ కేవలం 10.77 శాతం మాత్రమే వినియోగించడాన్ని ప్రశ్నించారు.

అంతకముందు జిల్లా కలెక్టర్ జె నివాస్ తో కలెక్టర్ ఛాంబారులో తెలుగు భాష అమలుపై చర్చించిన భాషా సంఘానికి జిల్లా కలెక్టర్ వివరించారు. తెలుగు భాషను పాలనా భాషగా అధికంగా వినియోగించుటకు చర్యలు చేపడతామని కలెక్టర్ అన్నారు.

ఈ సమావేశంలో రాష్ట్ర భాషా సంఘం సభ్యులు ఆచార్య చందు సుబ్బారావు, మోదుగుల పాపిరెడ్డి, ఆచార్య షేక్ మస్తాన్, ఆచార్య శరత్ జ్యోత్స్న రాణి, తనిఖీ అధికారి లక్ష్మి కుమారి, జిల్లా రెవెన్యూ అధికారి బలివాడ దయానిధి, సంఘం సమన్వయ అధికారి మరియు బిసి కార్పొరేషన్ ఇడి జి.రాజారావు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# గీతం అంతర్ కళాశాలల క్రీడలలో మహిళల ప్రతిభ



సాగర్‌నగర్: గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం అంతర్ కళాశాలల పురషుల మరియు మహిళల అథెలిటిక్ పోటీలను సోమవారం గీతం వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ కె.శివరామకృష్ణ ముఖ్య అతిధిగా హజరై ప్రారంభించారు. కార్యక్రమంలో రిజిస్ట్రార్ ప్రొఫెసర్ కె.వి.జి.డి.బాలాజీ, గీతం స్పోర్ట్సు బోర్డు కార్యదర్శి డాక్టర్ కె.రామకృష్ణారావు, విద్యార్ధి వ్యవహారాల డైరక్టర్ ప్రొఫెసర్ కె.వీరభద్రం, సహయ డైరక్టర్‌లు శ్రీనివాసు, డి.వంశీకృష్ణ తదితరులు పాల్గోన్నారు. పోటీలకు విశాఖపట్నం, హైదరాబాద్, బెంగుళూర్ లనుంచి క్రీడాకారులు హజరయ్యారు.

మొదటి రోజు జరిగిన అథిలిటిక్స్‌లో మహిళలు అత్యుత్తమ ప్రతిభను కనబరిచారు. షాట్ పట్ పోటీలలో మహిళా విభాగంలో విశాఖకు చెందిన వి.ప్రశాంతి ప్రధమ స్థానంలో నిలవగా, బెంగుళూరుకు చెందిన జి.మేఘనా, డి.శ్రీలక్ష్మి వరస స్థానంలో నిలిచారు.మహిళల 400 మీటర్ల పరుగులో బెంగుళూరు క్రీడాకారణీలు పూర్తి ఆధిపత్యాన్ని కనబరిచారు. బెంగుళూరు గీతం ప్రాంగణంకు చెందిన డి.యశోద, కె.ప్రియాంక, ఎస్.లిఖితా వరస స్థానంలో నిలిచారు.

# పేదలకు మెరుగైన వైద్యం ప్రభుత్వ లక్ష్యం

- ఆధునిక వైద్యం అందరికీ అందాలి
- టిటిడి చైర్మన్ వైవి సుబ్బారెడ్డి..
- ఘనంగా లూసిడ్ మెడికల్ డయాగ్నొస్టిక్స్ ప్రారంభోత్సవం
- వైద్య ఆరోగ్య శాఖ మంత్రి ఆళ్ల నాని



విశాఖపట్నం: విశాఖ ప్రజలకు పూర్తిస్థాయిలో అత్యాధునిక వైద్య సేవలు అందించే దిశగా లూసిడ్ మెడికల్ డయాగ్నోస్టిక్స్ సంస్థ పనిచేయాలని తిరుమల తిరుపతి దేవస్థానం చైర్మన్ వై.వి సుబ్బారెడ్డి ఆకాంక్ష వ్యక్తం చేశారు. నగరంలో లూసిడ్ డయాగ్నొస్టిక్ సెంటర్‌ను ఆయన ప్రారంభించారు. అనంతరం డయాగ్నొస్టిక్ సెంటర్‌లో ఏర్పాటు చేసిన అధునాతన వైద్య పరికరాలను, రోగ నిర్ధారణ సేవలను పరిశీలించారు. విశాఖ వాసులు ఆరోగ్య సంరక్షణకు ప్రాధాన్యత ఇస్తారని, ఇటువంటి అత్యాధునిక వైద్య పరీక్ష కేంద్రాలు ఎంతో అవసరమన్నారు. పరిపాలనా రాజధానిగా రూపాంతరం చెందుతున్న విశాఖ వాసుల అవసరాలకు అనుగుణంగా అవసరమైన వైద్య సేవలను అందుబాటులో ఉంచాలని లూసిడ్ నిర్వాహకులకు సూచించారు. వైద్య ఆరోగ్య శాఖ మంత్రి ఆళ్ల కాళీ క్రిష్ణ శ్రీనివాస్(నాని) మాట్లాడుతూ ప్రభుత్వం అందిస్తున్న వైద్య సేవలతో పాటు ప్రైవేటు సంస్థలు సైతం నాణ్యమైన సేవలను అందించడం మంచి పరిణామమన్నారు. ప్రభుత్వం రాష్ట్ర ప్రజలకు పూర్తిస్థాయిలో ఆరోగ్య సేవలు అందించే దిశగా పనిచేస్తోందన్నారు. ఆరోగ్యశ్రీ పథకంతో పేదలందరికీ నాణ్యమైన వైద్య సేవలు అందిచే దిశగా పనిచేస్తున్నామన్నారు. ప్రభుత్వానికి సహకరిస్తూ, ప్రజలకు అత్యాధునిక సేవలు అందించే విధంగా లూసిడ్ పనిచేయాలని కోరారు. మంత్రి ముత్తంశెట్టి శ్రీనివాసరావు మాట్లాడుతూ, లూసిడ్ ప్రధమ శాఖను స్వర్గీయ ముఖ్యమంత్రి వై.ఎస్ రాజశేఖర రెడ్డి చేతుల మీదుగా ప్రారంభించడం జరిగిందని గుర్తుచేసారు. రాష్ట్రంలో లక్షలాది మంది పేదలకు వైద్యాన్ని చేరువ చేసిన వ్యక్తి స్వర్గీయ ముఖ్యమంత్రి వై.ఎస్ రాజశేఖర రెడ్డి అన్నారు. ఆయన చేతుల మీదుగా ప్రారంభమైన లూసిడ్ నేడు 50కి పైగా బ్రాంచీలను విస్తరించడం, విశాఖలో తన తొలి పూర్తిస్థాయి సేవలను ప్రారంభించడం మంచి పరిణామమన్నారు. సంస్థ నిర్వాహకులు డాక్టర్ ఫణి కుమార్, డాక్టర్ సునీత లింగారెడ్డిలు మాట్లాడుతూ విశాఖలో 1.5 టెస్లా ఎంఆఱ, సిటి స్కానింగ్, అల్ట్రాసౌండ్, సోనోమామోగ్రఫీ, ఇసిజి, 2డి ఎకో, డిజిటల్ ఎక్స్ తో పాటు వివిధ వైద్య పరీక్షలను నిర్వహించడం జరుగుతోందన్నారు. తక్కువ ఖర్చుతో, నిపుణులైన సిబ్బంది, అత్యాధునిక వైద్య ఉపకరణాలతో ఖచ్చితమైన, వేగవంతమైన సేవలను అందించడం తమ ప్రత్యేకతన్నారు. కార్యక్రమంలో విఎంఆర్‌డీఏ చైర్మన్ ద్రోణం రాజు శ్రీనివాస రావు, శాసన సభ్యులు వాసుపల్లి గణేష్ కుమార్, తిప్పల నాగిరెడ్డి, మెడికల్ కౌన్సిల్ సభ్యులు ప్రసాద్, వైఎస్‌ఆర్‌సిపీ నగర అధ్యక్షుడు వంశీకృష్ణ శ్రీనివాస్, ఉత్తర నియోజకవర్గ సమన్వయకర్త కె.కె. రాజు, పార్టీ నాయకులు కొయ్య ప్రసాదరెడ్డి, దితరులు పాల్గొన్నారు.



కమీషనర్ అఫ్ పోలీస్ శ్రీ ఆర్.కె. మీనా అదనపు డైరెక్టర్ జనరల్‌గా పదోన్నతి పొందిన సందర్భముగా ఆయనను క్యాంపు ఆఫీస్‌లో మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛము ఇచ్చి దుశ్శాలువతో సత్కరించిన విఎంఆర్‌డిఎ అధ్యక్షుడు ద్రోణంరాజు శ్రీనివాసరావు. చిత్రంలో డీసీపీ రంగారెడ్డి వున్నారు

## ప్రజావైద్యుడు డా. రామ్‌కుమార్



విశాఖ సిటీః సీతమ్మధారలోని మంత్రి ముత్తంశెట్టి శ్రీనివాసరావును, ఆంధ్రప్రదేశ్ ఉపముఖ్యమంత్రి, వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి ఆళ్ల నానిని వైద్యుడు. డా. రామ్‌కుమార్ మర్యాదపూర్వకంగా కలిశారు. అనంతరం వారిని సన్మానించారు. పేద ప్రజలకు తాను అందిస్తున్న వైద్య సేవలను గురించి మంత్రికి వివరించారు. డా. రామ్‌కుమార్ చేస్తున్న వైద్య సేవలను గుర్తించి మంత్రి ఆళ్ల నాని, అవంతి అభినందించారు. నగరంలో ప్రజా వైద్యుడుగా పేరుపొందిన ప్రజల అభిమానాన్ని చూరగొన్న రామ్‌కుమార్ సేవలను మంత్రులు ప్రశంసించారు.



# ఆరోగ్యభారతావని లక్ష్యం

- చిన్నారులకు సంపూర్ణ ఆరోగ్యమే దేశ భవిత
- మిషన్ ఇంద్రధనుస్సు ప్రారంభం
- విఎంఆర్‌డిఎ చైర్మన్ ద్రోణంరాజు శ్రీనివాస్



విశాఖపట్నంః చిన్నారుల సంపూర్ణ ఆరోగ్యమే దేశ భవితకు సోపానం అని విశాఖ మెట్రోపాలిటన్ రీజియన్ డెవలప్మెంట్ అథారిటీ చైర్మన్ ద్రోణంరాజు శ్రీనివాసరావు అన్నారు. భారత ప్రభుత్వ, రీజనల్ ఆట్ రీచ్ బ్యూరో, విశాఖపట్నం ఆధ్వర్యంలో సోమవారం విశాఖపట్నం లో జరిగిన మిషన్ ఇంద్రధనస్సు 2.0 రెండో విడత కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న ఆయన మాట్లాడుతూ, పిల్లలకు పూర్తి ఆరోగ్యాన్ని అందించి ఆరోగ్య భారతావనిని ఏర్పాటు చేయడమే కేంద్ర ప్రభుత్వ లక్ష మని చెప్పారు. మిషన్ ఇంద్రధనస్సు సంపూర్ణ వ్యాధి నిరోధక టీకాలు ఉచితంగా వేయడానికి తీసుకువచ్చిన ఈ పథకం అభినందనీయమని ద్రోణంరాజు శ్రీనివాసరావు పేర్కొన్నారు. వ్యాధి నిరోధక టీకాలు ప్రతి చిన్నారి జన్మ హక్కు అని తెలిపారు. రెండో విడత కార్యక్రమం 2020 జనవరి 6 నుంచి ప్రారంభించిందని పేర్కొన్నారు. కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న ఈ కార్యక్రమాన్ని ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అమలు చేస్తున్నట్లు తెలిపారు. రాష్ట్రంలో బాలలు సంపూర్ణ ఆరోగ్యంతో జీవించే లక్ష్యంతో ప్రభుత్వం పని చేస్తుందని తెలిపారు. సభకు అధ్యక్షత వహించిన యం.యస్. మహేష్ మాట్లాడుతూ పిల్లలకు క్షయ, పోలియో, కంఠసర్పి, కోరింత దగ్గు, ధనుర్వాతం, నిమోనియా, కామెర్లు, తట్టు, రూబెల్లా వంటి వ్యాధులు నుంచి రక్షణ కల్పించేందుకు నాలుగు విడతలుగా ఈ కార్యక్రమం అమలు చేస్తున్నట్టు తెలిపారు. పిల్లలకు, గర్భిణీ స్త్రీలకు వ్యాధులు రాకుండా జీవితాంతం కాపాడే విధంగా కేంద్ర ప్రభుత్వ మిషన్ ఇంద్రధనస్సు ను చిత్తశుద్ధితో అమలు చేస్తుందని డిఎం అండ్ హెచ్ఓ డాయ ఆర్. తిరుపతి రావు తెలిపారు. ఈ కార్యక్రమాన్ని అన్ని ఆరోగ్య కేంద్రాల్లో నిర్వహిస్తున్నారని తల్లితండ్రులు ఈ సదవకాశాన్ని వినియోగించుకుని పిల్లలకు పూర్తి వ్యాధి నిరోధక టీకాలు వేయించాలి అని కోరారు. ఈ అవగాహన సదస్సులో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ తిరుపతి రావు, కేంద్ర సమాచార ప్రసార శాఖ విశాఖ సహయ సంచాలకులు ఎమ్మెస్. మహేష్ , జిల్లా వ్యాధి నిరోధక ఆఫీసర్ జీవన్ రాణి, చండీగర్ ఆర్ఓబి బల్జీత్ సింగ్ తదితరులు పాల్గొన్నారు.



## జివిఎంసి పరిధిలో గృహసముదాయాల మేపింగ్ పూర్తి చేయండి

### జివిఎంసి కమిషనర్ డా.జి.సృజన



విశాఖపట్నం: జివిఎంసి పరిధిలో గల గృహసముదాయాల మేపింగ్ త్వరితగతిన పూర్తి చేయాలని కమిషనర్ డా.జి.సృజన వార్డు కార్యదర్శులకు వాలంటీర్లకు సూచించారు. జోన్-3 పరిధి 27వ వార్డు నందులో గల గొల్లల పాలెం పరిసరప్రాంతాలను వార్డు వాలంటీర్లు చేస్తున్న గృహ సముదాయాల మేపింగ్‌ను ఆకస్మిక తనిఖీ చేసి, మేపింగ్ జరుగుతున్న తీరుతెన్నులను వార్డు కార్యదర్శులను, వాలంటీర్లను అడిగితెలుసుకున్నారు. గొల్లలపాలెంలో కొందరు లబ్దిదారులతో కూడా మాట్లాడి వారి గృహసముదాయాల్లో మేపింగ్ జరిగింది లేనిది స్వయంగా అడిగి తెలుసుకున్నారు. కొన్ని సాంకేతిక ఇబ్బందులు ఉన్నప్పటికీ, ఎప్పటికప్పుడు పై స్థాయిలో సాంకేతిక నిపుణులతో మాట్లాడి, మేపింగ్ సజావుగా జరగడానికి తనవంతు సహాయ సహకారాలు అందిస్తానని, వాలంటీర్లు అందరూ ప్రతిష్టాత్మకంగా ఈ విధిని నిర్వర్తించి, ప్రభుత్వ కార్యక్రమాలు సజావుగా ప్రజలకు అందేందుకు తోడ్పడాలని కోరారు. తదనంతరం జోన్-3 కార్యాలయంలో యుసిడి విభాగం సందర్శించి, పెండింగులో ఉన్న సామాజిక ఫించన్లు దరఖాస్తులను క్షేత్రస్థాయిలో సిబ్బంది చేసిన పరిశీలన మరియు డేటా ఎంట్రీ పనులను మూడవజోన్ యుసిడి ఎపిడి నాగమణిని అడిగి తెలుసుకున్నారు. డేటా ఎంట్రీ పనిని షిప్టు పద్దతిలో వ్యక్తులను కేటాయించి, త్వరితగతిన పూర్తి చేయాలని ఎపిడి గారిని ఆదేశించారు.

ఈ పర్యటనలో జోన్-3 జోనల్ కమిషనరు వెంకటేశ్వరరావు, ఎపిడిలు నాగమణి, బంగార్రాజు, వార్డు కార్యదర్శులు, వార్డు వాలంటీర్లు పాల్గోన్నారు.

## మహావైకుంఠనారాయణ యాగానికి ఏర్పాట్లు

### ఈవో త్రినాధరావు సమీక్ష సమావేశం



అన్నవరంః తూ.గో.జిల్లా ప్రముఖ పుణ్యక్షేత్రము అన్నవరం శ్రీ వీరవేంకట సత్యనారాయణ స్వామివారి దేవస్థానం వారి ఆద్వర్యంలో మార్చి 11వ తేదీ నుండి 19వ తేదీ వరకు అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహించనున్న మహా వైకుంఠ నారాయణ యాగం నిర్వహించేందుకు దేవస్థానం ఈవో వి. త్రినాధరావు అధ్యక్షత వేద పండితులు, అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. రాష్ట్రం సస్యశ్యామలంగా ఉండి సర్వతోముఖాభివృద్ధి చెందాలని సూచించారు. ఎనిమిది మంది సభ్యులతో కూడిన యాగశాల నిర్మాణం, మౌలిక సదుపాయాలు, కల్పన రుత్విక్ లకు పారితోషికము చెల్లింపు, దీక్ష వ్రతాల ఏర్పాటు, దాతలను ఆహ్వానించే కమిటీ, రుత్విక్ లకు భోజనాల తయారీ, వీటితో పాటు భద్రతా సిబ్బంది, అగ్నిమాపక నియంత్రణ యంత్రాలు, దాతల నుండి విరాళములు స్వీకరించడం, యాగ నిర్వహణలో జరుగు నిత్య వైదిక కార్యక్రమాల పరిరక్షణ కమిటీ ఏర్పాటు చేసారు. ఈ కార్యక్రమంలో పిఆర్వో కొండలరావు, ఆలయ ప్రధాన అర్చకులు కొండవీటి సత్యనారాయణ, వేద పండితులు ముష్టి కామశాస్త్రి, ఏఈవోలు ప్రసాద్, సత్యవతీదేవి, భ్రమరాంబ, ఈఈ నూకరత్నం తదితరులు పాల్గొన్నారు.



Editor : B. Chandra Sekhar, Printed and Published by him on behalf of VIJAYABHANU PUBLICATIONS PVT. LTD., Published and Printed at VIJAYABHANU PRESS, D.No. 9-3-17, Pithapuram Colony, Visakhapatnam - 530 003.
R.N.I. No. 32157/77. Postal Regd. No. J/VM-RNP/32 ⋆ Phone : 2564353, Fax : 0891-2569004 ⋆ e-mail: vijayabhanudaily@gmail.com